ANDHRA JYOTHI Vijayawada Regd. No. H 548 ★★★ Telephone: 4343

122198

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	వికెంట్ ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-25	3-75
మూడు మాసాలకు	9-50	11-25
ఆరు మాసాలకు	19-00	22-50
సంవత్సరానికి	38-00	45-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

మనిషి కాటుకు మరణించిన కుక్క

అనా, నవంబర్ 22— మత్తుగా వ్రాగిన ఒక పెద్దమనిషి తనవైపు చూచి అరిచిన కుక్కపైపడి, అది మరణించేవరకు కరిచాడు. ఇమాన్యుయల్ బోర్పే అనే పేరుగల ఈ వ్యక్తికి కుక్కను కరిచి చంపినందుకు మేజిస్ట్రేటు రెండుపౌన్లు జరిమానాను కూడా విధించాడు. ఇతడు ఆ మేజిస్ట్రేటువద్ద గుమాస్తా గిరి వెలగబెడుతున్నాడట.

సంపుటి 7 :: సంచిక 142 | విజయవాడ, నవంబర్ 23, 1966 బుధవారం | 6 పేజీలు :: 10 పైసలు

'ఉక్కుఫ్యాక్టరీ రాకపోవడానికి మా తగాదాలు కారణంకాదు'

రాష్ట్ర మంత్రివర్గంలో విభేదాలు లేవని శాసన మండలిలో ఆర్థిక మంత్రి చెన్నారెడ్డి ప్రకటన

వేతన నిర్ణాయక సంఘం నివేదిక జూన్ నాటికి

లోకంతీరు

"ఆ దీమా దేనికో తెలుసా! రెండు విస్తుంలోనూ ఆయనగారి పేరు వుందట!"

అందగలదని వెల్లడి

అనుబంధపు పద్దులకు కౌన్సిల్ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 22—

విశాఖపట్నంలో ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పే విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొనకపోవడానికి రాష్ట్ర కాంగ్రెసులో తగాదాలు కారణం కాదని ఆర్థికమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి నేడు శాసనమండలిలో చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గంలో విభేదాలులేవని కూడా ఆయన స్పష్టం చేశారు.

అనుబంధ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ డాక్టర్ చెన్నారెడ్డి పైవిధంగా చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతనాలపై నియమించిన వేతనాల సంఘం నివేదిక వచ్చే జూన్ నాటికి ప్రభుత్వానికి అందగలదని, ఆ తర్వాతనే ఈ విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం గైకొనగలదని ఆయన అన్నారు.

విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించడానికి కేంద్రం నిర్ణయం గైకొనకపోవడానికి కారణం రాష్ట్రంలోని కాంగ్రెసువాదులలో తగాదాలు కారణం కావని, మంత్రులలో భేదాభిప్రాయాలు లేవని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

కేంద్ర మంత్రుల పాత్రను గురించి నేను ఇక్కడ చర్చించజాలను" అని కూడా ఆయన అన్నారు.

రాష్ట్రం కేబిల్స్ ఫ్యాక్టరీ

810 లక్షల రూపాయల ఖర్చుతో రాష్ట్రంలో కేబిల్స్ ఫ్యాక్టరీ నిర్మించనున్నట్లు డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టుకు 60 లక్షల రూపాయలు

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణానికి ఈ ఏడాది అవసరంగా 60 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి ప్రాంతీయ సంఘం నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.

శాంతి, భద్రతల పరిస్థితి

రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితి మెరుగైనదనీ, ఇప్పుడు బాగానే వున్నదనీ కూడా మంత్రి చెప్పారు.

ఏదైనా సాధించడానికి ఇతర రాష్ట్రాలలో ఆందోళన ప్రారంభిస్తే దాన్ని పనిగండించాలని, ఆందోళనను ప్రోత్సహించరాదని డాక్టర్ చెన్నారెడ్డి చెప్పారు.

ప్రజాస్వామ్యవ్యవస్థలో భేదాభిప్రాయాలు వుండడం సహజమని, ప్రతిపక్షాలకు ప్రజాస్వామ్య వ్యవస్థలపై విశ్వాసంలేనందువల్లనే ఈ విషయాన్ని పదేపదే గుర్తించలేనని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

మంచినీటి సరఫరా పథకాలకు 28 లక్షలు

ఈ ఏడాది మంచినీటి సరఫరా పథకాలకు 28 లక్షల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు.

ప్రభుత్వ సంస్థలలో ఆంధ్రులకు స్థానం

ప్రభుత్వం నిర్వహిస్తున్న పారిశ్రామిక సంస్థలలో ఆంధ్రులకు ఎక్కువ స్థానాలు ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర

(మిగతా 8 వ కాలంలో)



అందుకునే దెప్పుడు?"

మరొక అయిదేళ్లలో మన ఆహారం కొరత తీరిపోగలదని కేంద్ర ఆహారశాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాజ్యసభలో ఉద్ఘాటించారు

నిరశన దీక్ష విరమణకు ప్రత్తి శేషయ్య షరతు

30 వతేదీ సంతాపదినాన్ని కాంగ్రెసుతోసహా అందరు జయప్రదం చేయాలని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 21—

విశాఖ ఉక్కుఫ్యాక్టరీ ఆందోళన సందర్భంలో అసువులు కోల్పోయినవారిపట్ల సానుభూతిగా 30వ తేదీన కాంగ్రెసుతోసహా రాజకీయ పక్షాలవారు సంతాపదినంగా పరిగణించిన పక్షంలో తన నిరాహార దీక్షను విరమించగలనని గత మూడు వారాలుగా నిరాహారదీక్ష జరుపుతున్న శ్రీ ప్రత్తి శేషయ్య నే దీక్షకుడ ప్రకటించారు.

ఇటీవల జరిగిన ఆందోళన సందర్భంలో అసువులు బాసినవారిపట్ల సామూహిక సానుభూతి చూపడంగా 30 వ తేదీన సంతాప దినం జరపాలని అఖిలపక్ష కార్యావరణ సమితి ఇటీవల నిర్ణయించినది.

ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో వున్న శ్రీ ప్రత్తి శేషయ్యను నేటి ఉదయం పత్రికలవారు కలుసుకొనగా ఆయన పై ప్రకటన చేశారు.

రాష్ట్రమంత్రులు, ఇంకా రాజీనామాచేయకపోవడమనేది, కేంద్ర మంత్రులు విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపట్ల కేంద్రం వైఖరికి నిరసనగా రాజీనామా చేయాలని తాను ఇప్పటికీ వాంఛిస్తున్నానని శ్రీ శేషయ్య పునరుద్ఘాటించారు.

30వ తేదీన సంతాప దినాన్ని రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీతో సహా అన్ని రాజకీయ పక్షాలవారు అచ్చితంగా పాటించినట్లు తాను భావించిన పక్షంలో ఆ రోజునుంచి నిరాహార దీక్షను విరమించగలనని శ్రీ శేషయ్య చెప్పారు.

శ్రీ శేషయ్యచాలా బలహీనంగావున్నారు. పత్రికలవారు ఆయనను కలుసుకొన్నప్పుడు ఆయన ప్రక్కనే ఆయన సతీమణి శ్రీమతి పద్మిని వున్నారు.

తనకు గ్లూకోజ్ బలవంతంగా ఇవ్వనందువల్ల రాత్రి తనకు చలివ్వరం వచ్చినట్లు ఆయన ఒకకాగితంపై వ్రాసి పత్రికలవారికి చూపించారు.

ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీ కె. రవీంద్రపాయి పత్రికలవారితో మాట్లాడుతూ శ్రీ శేషయ్యకు బలవంతంగా గ్లూకోజ్ ఇవ్వలేదా అనే విషయమై తాను శ్రీ ప్రత్తితో సంతాపదినం గురించి అడ్యాడనని, అయితే గ్లూకోజ్ ఇవ్వనందువల్ల ఆయన పరిస్థితి మరింత విషమించవచ్చునని భావించి బలవంతంగా గ్లూకోజ్ ఇవ్వాలని వివరించానని తాను.

నిరాహారదీక్షను విరమించవలసిందిగా విద్యార్థులు, ప్రతిపక్షాలు, కాంగ్రెసువాదులు కేసిన విజ్ఞప్తి ప్రభావం శ్రీ ప్రత్తి శేషయ్యపై పడినట్లు తానవన్నున్నది.

(3 వ కాలం తరువాయి)

ప్రభుత్వం కోరుతున్నదని ఆర్థిక మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ నవ కేంద్ర ప్రభుత్వం నిన్న చూపు చూస్తున్నదని కూడా ఆయన అన్నారు.

విశాఖలో బ్లాక్‌బస్టర్ కర్మాగారాన్ని స్థాపించక పోవడానికి కారణం విదేశీమారకద్రవ్యం లేకపోవడమే అని చెన్నారెడ్డి చెప్పారు.

జాతీయ ఆర్థిక మండలి

ఆర్థిక విధానాలనిషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సాధనకు జాతీయ ఆర్థిక మండలిని ఏర్పాటు చేయాలని శ్రీ రిషోత్తమ రెడ్డి చేసిన సూచనతో మంత్రి ఏకీభవించారు.

చర్చనివరాలు

నేడు జరిగిన చర్చలో శ్రీ అక్కిరాజు రమాపతిరావు మాట్లాడుతూ రాష్ట్రంలో 20 కోట్ల రూపాయల ఏడాదగల చెనేత వస్త్రాలు మిగిలిపోయినవనీ, ఈ సమస్యను గురించి పరిశీలించడానికి ఒక కమిటీని నియమించాలనీ, ఆ కమిటీ వారంరోజుల లోపుగా తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని సూచించారు.

కొలారి కమిషన్ సిఫారసులను అమలు జరపాలని శ్రీ వి. రామచారి కోరారు.

జనసంఘం సభ్యుడు శ్రీ టి. వి. ఎస్. రామారావు ప్రసంగిస్తూ పోలీసుల జులుం కల్లు దుకాణాలలో తగులుకుని పరిస్థితి ఏర్పడినదనీ, నాయకులపట్ల గౌరవం తగ్గిపోయినదనీ అన్నారు.

చర్చలో శ్రీ ఎన్. ప్రసాదరావు, శ్రీ పిలిం రామచంద్రయ్య ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

[illegible] అమలుపరచే పద్దులను ఆమోదించడం [illegible] బిల్లుపై చర్చ ప్రారంభించారు.

[illegible] శ్రీ పి. వి. రావు నేడు లోకసభలో తెలిపారు.

[illegible] ఇంకా కొందరు జనసంఘం సభ్యులు, ఎస్. వీరభద్రశాస్త్రి వరుసగా వాకౌట్ చేశారు.

ఆహార ధాన్యాల ధరల సంఘం సూచనలు

ప్రభుత్వం త్వరలో నిర్ణయం గైకొనగలదని లోకసభలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 22—

ఆహారధాన్యాల ధరల పరిశీలన సంఘం చేసిన వివిధ సిఫారసుల విషయమై ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం గైకొనదలదని ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు లోకసభలో ప్రకటించారు.

ఈనెల 18వతేదీన ముఖ్యమంత్రులసమావేశంలో జరిగిన చర్చలకు అనుగుణంగాను కొంతమంది పార్లమెంటు సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలకు అనుగుణంగాను ఈ సిఫార్సులను పరిశీలించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగిన చర్చల గురించి వివరిస్తూ ఒక ప్రకటనచేస్తూ, పంజాబు, హరియానా రాష్ట్రాలలో మొక్కజొన్న ధర గత కొద్ది వారాల కాలంలో విపరీతంగా పెరిగిన దృష్ట్యా హరియానా, పంజాబు రాష్ట్రాల నుంచి ఇతరరాష్ట్రాలకు మొక్కజొన్న ఎగుమతిని వెంటనే నిషేధించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

అయితే ఈ నిషేధం కేంద్రపాలిత ప్రాంతాలైన చండీగఢ్, హిమాచల్‌ప్రదేశ్‌లకు వర్తించదు.

ముఖ్యమంత్రుల సమావేశంలో నాణ్యతగల ముఖ్యమైన సిఫారసులున్నాయనీ, అవి 1. సొంతవాడకానికి ఆహారధాన్యాలపై ప్రస్తుతం అనుసరిస్తున్న అంతర్రాష్ట్రీయ నిషేధాన్ని కొనసాగించడం 2. జాతీయ ఆహార బడ్జెట్టును రూపొందించడం, ఆ బడ్జెట్టు అమలుపరచడానికి ప్రధాని అధ్యక్షతన జాతీయ ఆహార కౌన్సిల్‌ను ఏర్పరచడం 3. 1966-67 సీజన్‌కు ప్రతి రాష్ట్రానికీ కనీస ప్రొక్యూర్‌మెంట్ కార్యక్రమాన్ని రూపొందించడం 4. ప్రొక్యూర్‌మెంట్, ప్రధాన నిల్వలను పబ్లిక్ కార్పొరేషన్‌ను నియమించడం అని ఆయన తెలియజేశారు.

ఆహారధాన్యాల ధరల పరిశీలక సంఘం సమర్పించిన నివేదిక ప్రతులను సభ్యులందరకు పంపిణీ చేయడం జరిగినట్లు ఆయన తెలియజేశారు.

ఢిల్లీ పాలం విమానాశ్రయంలో చెకోస్లొవాకియా అధ్యక్షుడు

నోవోట్నీ దంపతులకు స్వాగతమిస్తున్న రాష్ట్రపతి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకీర్‌హుసేన్, ప్రధాని ఇందిరా గాంధీలను చూడవచ్చు

"నేపాల్, చైనాల మైత్రిలో మనం జోక్యం చేసుకోలేము"

—రాజ్యసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 22 —

చైనీస్ సహాయంతో నేపాల్ నిర్మిస్తున్న ఖట్మాండూ-లాసా రోడ్డు విషయమై పాకిస్తాన్-చైనాలు ఒకటిగా వ్యవహరిస్తూ ప్రమాదాన్ని సృష్టిస్తున్నాయని నేపాల్‌కు తెలియజేయడం మినహా మనం చేయగలిగిందేమీలేదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలో తెలిపారు.

"చైనా స్వతంత్ర దేశం, నేపాల్ స్వతంత్ర మిత్రరాజ్యం. మన మన దేశ వ్యవహారాలలో జోక్యం కల్గించుకొనలేము" అని ప్రధాని అన్నారు.

ఈ మధ్యనేపాల్ నాయకులతో జరిపిన సంప్రదింపులలో నేపాల్-టిబెట్ రోడ్డు నిర్మాణంవల్ల భారత దేశానికగల ప్రమాదాన్ని గూర్చి తెలిపారా? అని శ్రీ రామారెడ్డి ప్రధానిని అడిగారు.

కొలత విదేశ వ్యవహారాల మంత్రి ఎం. సి. చాగ్లా అక్టోబర్ 4, 7 తేదీల మధ్య ప్రధాని ఖట్మాండూకు వెళ్ళారనడంపై లోకసభలో చేసినట్టి ప్రకటన రాజ్యసభలో చేశారు.

నేపాల్‌కు భారతదేశం ఇస్తున్న సహాయాన్ని జనపంథ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ దర్శకుడెత్తారు. నేపాల్ మనవలెనే ఏ మేరకు స్నేహాన్ని అందివ్వగలదో తమకు అనుమానమేనని, భారతదేశం నేపాల్‌ఎ ఇచ్చిన 16 కోట్ల సహాయాన్ని చైనాకు మార్చివేసి కొన్ని పత్రికలలో వార్తలు వచ్చాయని, చైనా 16 కోట్ల భారత కరెన్సీని ఎలా వినియోగించుకుంటున్నదో తాము తెలుసుకొనదలుస్తున్నామన్నారు. విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ దినేశ్‌సింగ్ ఈ ప్రశ్నకు సమాధానంగా నేపాల్‌కు భారత దేశం ఇచ్చిన రు 26 కోట్ల సహాయం పరిపక్వమైన సహాయమని ప్రభుత్వం కూడా ఈ సహాయం వినియోగం గూర్చి పత్రికలలో వార్తలు చూచిందని ప్రభుత్వం ఈ విషయమై నేపాల్ ప్రభుత్వంతో విచారించగలదన్నారు.

శ్రీ బి. కె. పి. సిన్హా (కం) భారత స్వీయ ప్రయోజనాల దృష్ట్యానే నేపాల్ ఆర్థికంగా సైనికంగా పటిష్ఠంగా వుండాలన్నారు.

శ్రీ దినేశ్‌సింగ్ నేపాల్ అభివృద్ధిలో భారతదేశం చాలా ఆసక్తి కల్గి వున్నదనీ, మనం చేయగల్గినంత సహాయాన్ని ఇస్తున్నామనీ, అయితే ఏ విధమైన సహాయాన్ని తీసుకొనమని బలవంతపెడుతున్నామనే అభిప్రాయం ఏర్పడరాదన్నారు.

కోసిగిన్ ఇండియా సందర్శన

న్యూఢిల్లీ, నవంబర్ 22—రాష్ట్రపతి జనరల్ ఎన్నికలకు, సోవియెట్ ప్రధాని ఇండియా సందర్శనకు ఎట్టి సంబంధం లేదని నేడు రాజ్యసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా తెలియజేశారు.

ఇంకా తేదీ నిర్ణయం జరగకపోయిన శ్రీ కోసిగిన్ తమకు వీలుచిక్కిన వెంటనే ఇండియాను సందర్శించగలరని భావిస్తున్నామని శ్రీ చాగ్లా అన్నారు.

శ్రీ టి. తెంగారి ప్రశ్నకు సమాధానంగా మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈసంవత్సరం నవంబరులోనే ఇండియాను సందర్శించ గోరిన సోవియెట్ ప్రధాని తన కార్యక్రమాన్ని జనరల్ ఎన్నికలు అయ్యేవరకు వాయిదా వేసుకున్నారా అని ఆయన అడిగారు.

శంకరాచార్య అరెస్టుపై లోకసభలో అలజడి

కొందరు జనసంఘ సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, నవంబరు 22— గోవధ నిషేధాన్ని కోరుతూ గత ఆదివారం నుంచి నిరశన దీక్ష పూనిన పూరీ శంకరాచార్యుల అరెస్టుపై నేడు లోకసభలో కొంత అలజడి జరిగింది. కోట్ల కొలది జనం గౌరవించే జగద్గురు శంకరాచార్యులను అరెస్టు చేయడం ఎంతమాత్రం తగదని కొంతమేరకు జరిపే నిరశన దీక్ష ప్రశాంతికి ఏ విధంగా భంగం కలిగిస్తుంది? అని పలువురు ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నించారు. జగద్గురువులను శక్తి శిక్షణగల కోట్లకొలది ప్రజలను ప్రభుత్వం తన బాహుబలప్రయోగంద్వారా రెచ్చగొట్టుతున్నదనీ, కొన్ని వర్గాల మతవిశ్వాసాలపై దెబ్బ తీస్తున్నదనీ అన్నారు.

ఆర్. వి. బాద్రే (జనసంఘ) పూరీ శంకరాచార్య అరెస్టును లోకసభలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా పై వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించగా ఒక అరెస్టును వాయిదా తీర్మానం ద్వారా చర్చకు తేవీలులేదన్నారు.

జగద్గురువును అరెస్టుచేసి ఎక్కడికో తీసుకొని వెళ్ళడం జరిగిందని. వీరు ఎక్కడ ఉన్నారో ప్రభుత్వం వెల్లడించాలని కోరగా స్టేట్ హోంమంత్రి, ఈ విషయమై తగు సమాచారాన్ని ఇస్తుంగలరా? అని అడిగారు.

హోం మంత్రి ప్రెసిడెంట్ రూలు క్రింద అరెస్టుచేయడం జరిగిందనీ, వీరి నిరశన దీక్ష ప్రజాశాంతికి భంగం కానిదనీ తలచి ఢిల్లీ కమిషనర్ ఈ చర్య తీసుకున్నారని తెలిపారు.

బాద్రే తదితరులు శంకరాచార్యను అరెస్టు చేయడానికి పోలీసులు మతపరమైన పవిత్ర స్థలంలో ప్రవేశించారని పలువురు తెలిపారు.

ప్రొఫెసర్ రంగా ఇట్టి మతనాయకులను అరెస్టుచేయడంపట్ల దేశంలో ఇకా అశాంతి చెలరేగుతుందన్నారు. హెచ్. వి. కామత్ (జనసంఘం) పలువురు గోల చేస్తుండగా స్పీకర్ సభను సభనుంచి వెళ్లిపొమ్మని కోరారు. ఆచార్య కృపలానీ హేమ్‌బాబువారు ప్రభుత్వం త్వరపడి వ్యవహరిస్తున్నదన్నారు.

ఇంద్రజిత్ గుప్త (మితవాద కమ్యూనిస్టు) గోవధను నిషేధించాలని తమ పార్టీ కోరదనీ, గోవధ నిషేధం ఆందోళనపై పోలీసులు జులుం చల్లడంవల్ల రాష్ట్రంలో శాంతిభద్రత పరిస్థితి ఏర్పడినదనీ, నాయకులపట్ల గౌరవం తగ్గిపోయినదనీ అన్నారు.

చర్చలో శ్రీ ఎన్. ప్రసాదరావు, శ్రీ పిలిం రామచంద్రయ్య ప్రభృతులు కూడా పాల్గొన్నారు.

[illegible] అమలుపరచే పద్దులను ఆమోదించడం [illegible] బిల్లుపై చర్చ ప్రారంభించారు.

[illegible] శ్రీ పి. వి. రావు నేడు లోకసభలో తెలిపారు.

[illegible] ఇంకా కొందరు జనసంఘం సభ్యులు, ఎస్. వీరభద్రశాస్త్రి వరుసగా వాకౌట్ చేశారు.

రాజ్యాంగం [illegible] బిల్లు

లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబర్ 22— లోకసభ నేడు రాజ్యాంగం సవరణ బిల్లును ఆమోదించింది.

ఈ బిల్లు ప్రకారం ఎలెక్షన్ ట్రిబ్యునల్‌ను నియమించడానికి ఎలెక్షన్ కమిషనర్‌కు గల అధికారం రద్దు అవుతుంది

మద్రాసుకు శంకరాచార్య పరిపాటి

మద్రాసు, నవంబరు 22 — శ్రీ పూరీ శంకరాచార్యను అరెస్టు చేసి నేడు ఉదయం కార్వార్ విమానంలో ఢిల్లీ నుంచి తీసుకువచ్చారు. వీరిని పాండిచేరి పంపుతున్నారు.

[illegible]

[illegible] నేడు లోకసభలో తెలిపారు.

[illegible] చట్టంక్రింద [illegible] పాండిచేరి [illegible] ఉంచుతారనికూడా [illegible]

వీరు [illegible] అనే కొందరు జనసంఘం సభ్యులు, ఎస్. వీరభద్రశాస్త్రి వరుసగా వాకౌట్ చేశారు.

వాతావరణ

మద్రాసు, నవంబర్ 22 — బంగాళాఖాతంలో చెలరేగిన తుఫాను తగ్గుముఖంపట్టినట్లు మద్రాసు వాతావరణ పరిశోధన కేంద్రం తెలియచేసింది.

అది నిన్నరాత్రి విశాఖపట్నం, కళింగపట్నాల మధ్య కొస్తాపై దాటి, శక్తి [illegible] నేడు ఉదయం [illegible] కొంచెం పుష్టి ఏమీవాన కేంద్రీకృతమై వున్నది.

రానున్న 48 గంటల లోపల కోస్తా ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలలోను, తెలంగాణాలోను తేలికపాటి జల్లులు మొదలుకొని ఒక మోస్తరి వర్షం గాలి, ఉరుములతో జల్లులూ పడవచ్చు.

1966 నవంబర్ 23 బుధవారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక శుద్ధ ఏకాదశి
సూర్యోదయం: రా 8.30 సూర్యాస్తమయం: రా 5.23
వర్జ్యం: లేదు

1966 నవంబర్ 24 గురువారం
శ్రీ పరాభవనామ సంవత్సర
కార్తీక శుద్ధ ద్వాదశి
ద్వాదశి: తె 3.09 రేవతి: రా 10.21
వర్జ్యం: ఉ 9.10 నుంచి 10.55 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

మరొక ఆశాభంగం

ఆంధ్రులకు మరొక ఆశాభంగం కలిగిస్తున్న వార్త— విశాఖపట్టణంలో జింక్ శుద్ధ కర్మాగారాన్ని నెలకొల్పే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం విరమించుకున్నదట. చతుర్థ ప్రణాళికలో చేర్చవలసిన ప్రాధాన్యం దీనికి లేదని ప్లానింగ్ కమిషన్ భావించినందున ఈ విరమణ జరిగిందట.

ఈ కర్మాగారం నిర్మాణ కార్యక్రమంపై పోలిష్ సంస్థ ఒకటి నివేదిక తయారుచేస్తున్నది. వచ్చే మార్చి నాటికి అది పూర్తి కావలసి వున్నది. విశాఖపట్టణంలో దీన్ని స్థాపించాలని అనుకోవడం, ఆ విధంగా ప్రకటించడం, పోలిష్ నిపుణులు వచ్చి స్థల పరిశీలన మొదలైన తతంగమంతా పూర్తి చేయడం ఇదివరకే జరిగిపోయింది. అయినా, ఇంతలోనే ఎందుకు మనసు మార్చుకోవలసి వచ్చిందో తెలియదు.

ఆశ లేనప్పుడు ఆశాభంగం ప్రసక్తి వుండదు. మన దేశానికి జింక్ విషయంలో వున్న కొరతను తీర్చడానికి ఇట్టి కర్మాగార మొకటి అవసరమని, అది సాధ్యమని ఎందుకు మొదట భావించవలసి వచ్చిందో, ఆ తర్వాత ఇంతకాలం తర్వాత దానికి ప్రాధాన్యం లేదని ప్లానింగ్ కమిషన్ ఒక నిర్ధారణకు ఎందుకు రావలసి వచ్చిందో బోధపడడం లేదు.

ఈ కర్మాగారం ప్రసక్తి అసలు లేకపోయినా, విశాఖపట్టణంలోగాక మరొక రాష్ట్రంలో దాని స్థాపనకు మొదట నిశ్చయించినా ఆంధ్రులకు ఆశాభంగం కలగవలసిన పనిలేదు. అలాకాకుండా, విశాఖపట్టణంలో స్థాపించడానికి మొదట నిశ్చయించి, తర్వాత ఏ కారణాలవల్లనో దాన్ని విరమించడం వల్లనే ఆశాభంగం కలుగుతున్నది.

ఇది సరిగా ఉక్కు ఫ్యాక్టరీ విషయమై జరిగినట్లే జరుగుతున్నది. విశాఖపట్టణం ప్రస్తావన తెచ్చింది, దాని విషయమై కొన్ని హామీలిచ్చింది, నిపుణుల అభిప్రాయానికి అప్పగించింది, ఆంధ్రులలో కొన్ని ఆశలు రేకెత్తించింది కేంద్ర ప్రభుత్వమే. ఇంత జరిగిన తరువాత తిరిగి మొదటికి వచ్చి, అసలు అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన ఇప్పటిలో సాధ్యం కాకపోవచ్చునని, సాధ్యమైనా దాన్ని రెండో, మూడో ముక్కలు చేసి వేర్వేరు రాష్ట్రాలలో స్థాపించడం సమంజసమని రకరకాలుగా ప్రకటనలు చేయడంవల్లనే ఆంధ్రులకు తీవ్రంగా ఆశాభంగం కలగడం, ఇటీవల కొన్ని అవాంఛనీయ సంఘటనలకు దారి తీయడం జరిగింది.

ఇది బాధ్యతా రాహిత్యంగానే పరిగణించక తప్పదు. వనరులను, సాధ్యాసాధ్యాలను, తక్షణ, దీర్ఘకాలికావసరాలను దృష్టిలో పెట్టుకొనకుండా స్థలంతో సహా అన్నిటిని నిర్ణయించడం, తర్వాత వెనుకకు తగ్గడం పొరపాటే. కాంగ్రెసు ప్రభుత్వాలవల్ల ఈనాడు కానవస్తున్న అసంతృప్తికి ఒక ముఖ్య కారణం— అని సాధించినవేమీ లేకపోవడం కాదు— సాధించగలమని చెప్పిన వాటికి, యథార్థంగా సాధించిన వాటికి మధ్యగల వ్యత్యాసమే. మరొక విధంగా చెప్పాలంటే, వాగ్దానాలకు, ఆచరణకు మధ్యగల వ్యత్యాసమే. వాగ్దానాలుచేయడం తేలికే. నెరవేర్చడానికి సాధ్యంకాని వాగ్దానాలు చేయడం మరీ తేలిక. ఆ తర్వాత ఎదురయ్యే ఆశాభంగాన్ని తట్టుకొనడమే కష్టం. ఇదే మన దేశంలో ఈనాడు కానవస్తున్న పరిస్థితి.

సహాయం విలువ?

ఇండియాకు ఆహారధాన్యాల సహాయాన్ని అమెరికా నిలిపివేయనున్నదా? ఇటీవల వస్తున్న వార్తలు ఈ సందేహం కలిగిస్తున్నాయి.

గత సంవత్సరం సంభవించిన అనావృష్టితో ఇరవర కెన్నడు కనిని ఎరుగని స్థాయిలో ఆహారం కొరత ఏర్పడింది. ఈ పరిస్థితి గమనించి అమెరికా ప్రభుత్వం కూడా ఎంతో ఉదారంగా ఆహారధాన్యాలను సహాయంగా పంపింది. పూర్వపు సంవత్సరాలలో కంటె చాలా భారీ యెత్తునే సహాయం అందజేసింది.

ఈ యేడాదైనా పంట యథా పూర్వస్థాయికి చేరుకుని వుంటే ఇంత పెద్ద ఎత్తున ఆహారధాన్యాల దిగుమతులు అవసరమై వుండేవి కావు. కాని, ఇప్పుడు దేశంలో చాలా ప్రాంతాలలో, ముఖ్యంగా ఉత్తర భాగంలో పరిస్థితి ఆందోళనకరంగా వుంది. క్రింద టేడాది అంతటి తీవ్రంగా కాకపోయినా అనావృష్టి మొత్తంపై ఈ యేడాది కూడా బాధిస్తూనే వుంది. దీనితో ఆశించినంత పంట రాకపోవడం, యు. పి., బీహార్ మొదలైన రాష్ట్రాలలో దుర్భిక్షం ఏర్పడడం జరిగింది. ఈ గడ్డు పరిస్థితిని ఎదుర్కొనడానికి ఆహారం నిల్వలను పుష్కలంగా వుంచుకొనడం ఒక్కటే మార్గం.

పూర్వపు ఒప్పందాలను అనుసరించి అమెరికానుంచి వస్తున్న దిగుమతులు ఈ డిసెంబరుతో పూర్తి అవుతాయి. ఆ తర్వాత కూడా దిగుమతులు అవిచ్ఛిన్నంగా కొనసాగాలంటే కొత్త ఒప్పందం జరుగుకోవాలి. కడచిన జూలై నుంచి ఇండియా ప్రభుత్వం అమెరికాతో ఈ విషయమై మంతనాలు సాగిస్తున్నది. అమెరికా విదేశాంగశాఖ, వ్యవసాయశాఖ మన పట్ల సానుభూతితో ధాన్యరహాయానికి అంగీకారం తెలిపాయి. అయినప్పటికి ఒప్పందం జరగలేదు. అది ఆలస్యమైపోతున్నది. ఇప్పుడైనా ఒప్పందం కుదిరితేతప్ప, అమెరికాలో ధాన్యం కొనుగోలు చేయడం, రవాణా ఏర్పాట్లు చేయడం, డిసెంబరు తర్వాత కూడా ఎడతెరపి లేకుండా దిగుమతులు రావడం జరగదు. ఒకవంక తరుణం మించిపోతున్నా అమెరికా ఎందుకు తాత్సారం చేస్తున్నదో తెలియడం లేదు.

మొన్న వచ్చిన వార్తల ప్రకారం అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ ఈ ఒప్పందానికి అడ్డు తగులుతున్నారని తెలుస్తున్నది ఆహార రంగంలో స్వయంసమృద్ధి సాధనకు ఇండియా చేయవలసినదంతా చేయనందుకు ఆయన అసంతృప్తిచెందారని, వియత్నాం సమస్యపై ఇండియా వైఖరికి ఆయన ఆగ్రహం చెందారని, ఇండియా ఆర్థిక విధానాలను మార్పించడానికి ఒత్తిడి సాధనంగా ఆహార సహాయాన్ని ఆయన వినియోగిస్తున్నారని పెక్కు విధాలుగా ఊహాగానాలు విపిస్తున్నాయి. ఇవి ఎంతవరకు నిజాలో ఖచ్చితంగా తెలియనప్పటికి, ఇటువంటి ఉద్దేశాలేవీ తమకు లేవని విదేశాంగమంత్రి డీన్ రస్క్ గత శుక్రవారం నాడే ప్రకటించినప్పటికి ప్రెసిడెంట్ జాన్సన్ ఈ విషయమై వహిస్తున్న మౌనం ఆందోళనకు, సందేహాలకు దారి తీస్తున్నది.

రానున్న నాలుగైదు నెలలు గడ్డుకాలమని ఆహారశాఖమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం రాజ్యసభలో చెప్పారు. ఇది ఆయన కొత్తగా చెప్పవలసిన పనిలేదు. అందరికీ తెలిసినదే. దీన్ని ఎదుర్కొనడానికి ప్రభుత్వాలు ఎట్టి చర్యలు గైకొనబోతున్నవనే అసలు ప్రశ్న. పరిస్థితుల తీవ్రతకు తగిన స్థాయిలో ధాన్యసేకరణ, పంపిణీ నిర్వహించడానికి అవి సిద్ధపడుతున్నవా అనేదే ప్రశ్న. అమెరికన్ ధాన్యాలను దృష్టిలో పెట్టుకుని కాక, అవి సకాలంలో అందని పక్షంలో చేయదగిన దేమిటనే దృష్టితో ఈ సమస్యను ఎదుర్కొనాలి. ఇది కేవలం కేంద్రప్రభుత్వానికే సంబంధించిన సమస్యకాదు. అన్ని రాష్ట్రప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు, ప్రజలలో అన్ని వర్గాలవారు సమష్టిగా ఎదుర్కొనవలసిన సమస్య. అందరు సహకరించినప్పుడే దాన్ని పరిష్కరించడం సాధ్యం కాగలదు.

వచ్చే ఎన్నికలపై ప్రతిపక్షాల ఆశావాదం: ఆహార సమస్యతో జాన్సన్ చలగాటం

నవంబర్ 7 వ తేదీన ఢిల్లీలో జరిగిన సంపూర్ణ సమావేశం ప్రజాస్వామ్యానికి పెన్నిధి అంటూ పొగడగలవని విదేశ పరిశీలకులు భావిస్తుండగా, కాంగ్రెసు నిర్వాచకత్వం వల్లనే ఇండియాలో ప్రజాస్వామ్యం వర్ధిల్లగలదని మనదేశంలోని పరిశీలకులు భావిస్తున్నారు.

తమకు పెక్కు రాష్ట్రాలలో మెజారిటీ రాకపోవచ్చునని, కేంద్రంలో తమ మెజారిటీ తగ్గిపోవచ్చునని అధికార పక్షానికి చెందిన వర్గం వారు భావిస్తున్నారు. తమకు ఏయే రాష్ట్రాలలో మెజారిటీ వస్తుందో అని ప్రతిపక్షాలవారు అప్పుడే అంచనాలు ప్రారంభించారు. కనీసం అన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ ఓటమి చెందవచ్చునని వీరు అంచనా వేస్తున్నారు.

కాంగ్రెసు కనీసం రెండు రాష్ట్రాలలో ఓటమి చెందవచ్చునని ఒక పక్షం రోజుల కిందట అలా వాదించిన ఒక ప్రతిపక్ష పరిశీలకుడు అందనా వేశాడు. ఇప్పటికంటే కాంగ్రెసు నుంచి మరొక వందస్థానాలను లాక్కొనవచ్చునని ప్రతిపక్షాలవారు భావిస్తున్నారు. అన్నిచోట కాంగ్రెసు చీటికి మాటికి రంగులు మార్చే అవకాశం ఉదయించిందని కూడా వీరు ఆశిస్తున్నారు.

అయితే, కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు ఓడిపోయినప్పటికీ ఏ ఒక్క ప్రతిపక్షానికి సంపూర్ణమైన మెజారిటీ రాదని, ఎన్నికల తర్వాత మంత్రివర్గం నిర్మాణంలో ఈ ప్రతిపక్షం మధ్యతగా యిదాడ రావచ్చునని, అప్పుడు కాంగ్రెసును తిరిగి అధికారంలోకి రాకుండా నిరోధించడం సాధ్యంకాదని వీరు తలపోస్తున్నారుకూడా. తమ పార్టీకి లోకసభలో మూడో స్థానాలు, రాష్ట్రాలకు సభలో మూడు వందల సీట్లురావచ్చునని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి మీనా అంచనా బట్టి ప్రతిపక్షం పరిస్థితి ఎలావున్నదీ, తెలుసుకోవచ్చు. పీఠాలు, కలవారి కోర్కెలవున్న స్వతంత్రపార్టీ పరిస్థితికే ఇలావుంటే ఇతర ఇతర ప్రతిపక్షాల సంగతి చేరే చెప్పనక్కరలేదు గదా!

ఇప్పుడు విచిత్రపరిస్థితులే, కేరళలో కమ్యూనిస్టులు బలాబలాంతంగా వున్నారు. కాంగ్రెసు రక్షణము గురించి మాట్లాడుతున్నారు. ఎందువల్ల నంటే బ్యాలట్‌ద్వారా అధికారాన్ని చేజిక్కించుకునే వారి గాఢవిశ్వాసం.

అధికారపక్షంలో చీలికలు

దేశంలో రాజకీయ వాతావరణం మారడానికి రెండు విషయాలు తోడ్పడ్డాయి. కేంద్రంలోను, రాష్ట్రాలలోను వున్న కాంగ్రెసు నాయకత్వం బలహీనత, సంఘటితను ప్రదర్శించడం. అందువల్ల కాంగ్రెసు సుస్థిర ప్రభుత్వాన్ని ప్రసాదించగలదన్న నమ్మకం ప్రజలకు తగ్గిపోయింది. ఈ పరిస్థితి ప్రతిపక్షాలకు హెచ్చుగా తోడ్పడింది.

ఇంతకంటె ప్రతిపక్షాలకు హెచ్చుగా తోడ్పడినది — అధికారపక్షంలో ఉన్నత పదవులకై సాగుతున్న జగ్గులాట. కాంగ్రెసు అభ్యర్థులకు టికెట్లు పంపిణీచేసేటప్పుడు అతడి యోగ్యతాపాటవాలకు కాక, అతడు ఎన్నికైన తర్వాత కేంద్రంలోను, రాష్ట్రాలలోను పలానా నాయకుడికి ఓటు వేయగలడా లేదా అన్న కొలబద్దనే ప్రాతిపదికగా యివ్వడం జరుగుతున్నది.

దేశంలోని పరిస్థితిని కాంగ్రెసు గుర్తించిందనడానికి, పార్టీ ఎన్నికలలో తాను దెబ్బతినగలనని గ్రహించినందుకే సాక్ష్యాధారాలు కనిపిస్తున్నాయి. ఇప్పటి ధోరణిలో పోటీలో కాంగ్రెసును ఓడించి ఓడించవచ్చునని కొందరు కాంగ్రెసు నాయకులు భావించేందుకు తావున్నది.

బీహార్, యు. పి. లలో జరిగిన పరిస్థితులవల్ల కాంగ్రెసుకు ఎన్నికలలో విజయావకాశాలు పన్నగిల్లితాయన్న ఆందోళనవల్లనే మొన్న ముఖ్యమంత్రుల సమావేశంలో ఒక జాతీయాహార



విధానం నిర్ణయించబడింది. మిగతా రాష్ట్రాలలోని ప్రజల వ్యక్తిగత జీవితాలలో తరగని రాష్ట్రాలలో జరిగిన పరిస్థితిని విచారించకపోతే, ప్రమాదం ఏర్పడగలదన్న విషయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రులకు స్పష్టంగా చెప్పబడింది.

జాన్సన్ చెలగాటం

ఇండియాకు 20 లక్షల టన్నుల ఆహారధాన్యాలను సప్లయిచేయడానికి అమెరికా విదేశాంగశాఖ, వ్యవసాయశాఖ అలోచించినప్పటికి, దుర్వ్యయపరిస్థితి ప్రెసిడెంట్ జాన్సన్ మాత్రం ఇందుకు అడ్డుపుల్లలువేస్తున్నారు. మరి, ఇండియా ఆహారమంత్రి వచ్చి తమను దర్శనం చేసుకోవాలని ఆయన కోరుతున్నారో, ఎరువుల ఫ్యాక్టరీ విషయంలో తనతో సంప్రదించి ఒప్పందాన్ని ఖరారు చేయని ఇండియాకు పాఠం నేర్పాలని ఆయన అనుకొంటున్నారో తెలియదు. రష్యానుంచి ధాన్యాలను తెప్పించడానికి జరిగిన ప్రయత్నం సఫలం కలించలేదు.

మిశ్రమ మంత్రివర్గం

కాంగ్రెసు నాయకులు తమ వ్యక్తిగత ఆశలను పదవుల వ్యక్తిగత స్వార్థాలకంటె దేశక్షేమమే మిన్నలని భావించినప్పుడు కాంగ్రెసు ప్రతిష్ఠ పెరుగుతుందని ఇప్పుడు కాంగ్రెసు ఎం.పి.లు భావిస్తున్నారు.

దీన్ని మరొకవిధంగా చెప్పాలంటే కామరాజ్, ఇందిర, మొరార్జీదేశాయ్, చవాన్, సంజీవరెడ్డి, అతుల్యఘోష్, పాటిల్, కృష్ణమాచారి లతో కొత్తమంత్రివర్గం ఏర్పడాలని, అలాటి ప్రభుత్వం ఇప్పటికంటె సమర్థంగా పనిచేయగలదని కాంగ్రెసు సాధారణ కార్యకర్తలు భావిస్తున్నారు. అలాటి మంత్రివర్గం లేకలో ఆహారోత్పత్తి ఉద్యమానికి పటుతరం బలమిస్తుందని వీరు భావిస్తున్నారు.

సమ్మిళితంగా ఇంటర్నేషనల్ ఫ్రెండ్ షిప్ ఇన్‌స్టిట్యూట్ సమావేశంలో ప్రధాని, ఆర్థికమంత్రి సహా ప్రముఖులు కాంగ్రెసు ఎం. పి. లకు అసంతృప్తి కలిగించారా, శ్రీమతి ఇందిరాగాంధీ పక్షపాతస్వాతంత్ర్యంపై కర్ర ధారను కలిగించారని సూచించగా, ఆర్థిక మంత్రి శ్రీ కరీన్ చౌధురి ప్రసంగ పద్ధతి ఉపన్యాసాన్ని చదివి వినిపించారు. ఆయన ఉపన్యాసం బాగా లేదు. ఇదంతా చూస్తే "మీ దేశంలో ప్రజాస్వామ్యానికి భవిష్యత్తు కనిపించడం లేదు." కొందరు విదేశ పత్రికా రచయితలు అన్నారు కూడా.

* * *

ఇంటర్నేషనల్ ఫ్రెండ్ షిప్ ఇన్‌స్టిట్యూట్ విజ్ఞప్తిరూపం మొన్న భారతీయ పత్రికా రచయితలకు తెలిసివచ్చింది. దాంట్లో ప్రాబల్యం వహించేవి ఎడిటర్లదే. దానికి కొన్ని అమెరికన్ సంస్థలు నిధులు సమకూర్చుతున్నట్టుకూడా అర్థమవుతుంది.

ఈ సంస్థలో పశ్చిమదేశాలు చాలా హెచ్చు. అసియా, ఆఫ్రికాలలోని చాలా ప్రతికలు అంత పశ్చిమదేశాలను మంచిదేశాలుగా భావించలేవు. పాశ్చాత్య దేశాలలో పత్రికలు అర్థికంగా మంచి పటిష్ఠంగా వున్నా, సంస్థతన కార్యకలాపాలకైధర్మ సంస్థల నిధులపైన ఆధారపడవలసి వస్తున్నవి.

ఈ సంస్థ పెద్దగా సాధిస్తున్నది కూడా కనిపించదు. ప్రతిఏడాది ఇది ఒక వార్షికసమావేశాన్ని ఏర్పాటుచేస్తుంది. సమావేశం ఎక్కడ జరుగుతుందో అదేశం ఖర్చుపై ఇది జరుగుతుంది. వీటికొన్ని తీర్మానాలు చేస్తారు. అంతే. ఈ మహాసభ-జెనీవా ముఖ్యమైన అంశాలే వున్నాయి. అయితే, వీటిపై చర్చ జరగడానికి పెద్దగా అవకాశం లభించలేదు; వ్యవధిలేదు.

పాకిస్తాన్, బర్మాలలో పత్రికా స్వాతంత్ర్యంపై నిర్బంధాలు విధించడంకు ఈ సంస్థ వాటిని ఖండించక పోలేదు. కాని, ఈ మహాసభ ఏర్పాటుకు ఇండియా పనిచేస్తే ప్రముఖ ఇండియా పత్రికలు పోల్చినప్పుడు ఇది చాలా స్వల్ప ప్రభావం.

దాతుల పెంపకం పరిశ్రమ

అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు

దాతుల పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌లో గత మూడు దశాబ్దాలుగా ఎంతగానో విస్తృతమైనది. దాతులకు ముఖ్యమైన ఆహారం వరి, తృణధాన్యాలు. అందువల్ల వరిధాన్యం పండే ప్రాంతాలలోనే ఇవి కనిపించడమే వున్నది. వరి, తదితర తృణధాన్యాలు పైన్లు కోసి తీసివేసిన తూలులో బలిసిగి జీవనం కొనితిని, దాటలో లభ్యమైన పత్తి. ఇతర పురుగులను ఇవి ఆహారంగా తీసుకుంటూ గ్రుడ్లు పెడతాయి. అక్కడ పుట్టి అయిన గ్రుడ్లు కొంతకాలంతులు కలకత్తాకు ఎగుమతి అవుతున్నాయి. బెంగాలులో ఈ దాతు గ్రుడ్లకు అధికమైన మోజువున్నది.

అయితే, గత అయిదేండ్ల నుంచి ఈ పరిశ్రమకు అతి క్లిష్టమైన సమస్యలు ఎదురయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో వున్న సుమారు 25 లక్షల దాతులు మేతకు పరితపించడం లేదు. రైతులు ఉచితంగా దాతులను తమ తూములలోకి దిగనీయడం లేదు. తమ పొలాలలో దాతులు రేపిన పురుగులు ప్రమాదకరమైనవని, గుడ్లు ఉత్పత్తి లేదని అసామీలు ప్రచారం చేస్తున్నారు. కొందరు అసామీల దాతులు అవలే జేత దొరకక విగతేతమైన దరలు పెట్టి ధాన్యం, తవుడు మొదలైనవి కొని పోషించవలసి వస్తున్నది. సంవత్సరంలో మూడు నెలలు మేతలు బాగా దొరకవు. ఈ విధమైన వ్యయప్రయాసలకు లోనుకావడంవల్ల అసామీలు నష్టపోవడం జరుగుతున్నది. అందువల్ల క్రమంగా ఈ పరిశ్రమ నన్నగిల్లే స్థితి ఏర్పడినది.

ప్రభుత్వం, ముఖ్యంగా పశుపాలన శాఖ ఈ విషయమై వెంటనే తగు శ్రద్ధ తీసుకుని ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల నుంచి లభ్యమయ్యే పక్షిజాతులను ఉపయోగపడే అనేక రకాల ధాన్యాలను తక్కువ దరలకు ప్రభుత్వమే దిగుమతి చేసుకొని మా పంపిణీలకు విక్రయించాలి. సివిల్ సప్లయీ శాఖ ఆధ్వర్యం కింద అనేక గిడ్డంగులలో పురుగులు పట్టి చెడిపోయిన ధాన్యం, విత్తనం, గోధుమలు మొదలైనవాటిని ప్రతి ఏటా పాటపెట్టి వ్యాపారులకు అమ్మేశారంటే, ఈ గణనీయవృద్ధి శాఖ వారే తీసుకొని మా సమీపులకు తక్కువ ధరలకు ఇస్తుంటారు. ఈ విషయాలను దయచేసి వెంటనే అమలు జరపవలసినదిగా కోరుతున్నాను.

ఆదిరెడ్డి అప్పారావు,
అధ్యక్షుడు, ఆంధ్రరాష్ట్ర గుడ్డు తయారీ, ఎగుమతిదారుల సంఘం, వీరవాసరం, పశ్చిమ గోదావరి జిల్లా.

వార్తల లోనివ్యక్తి

"ప్రపంచ సుందరి"గా ఎన్నికైన

మిస్ రీటా ఫరియా

ఇండియాకు చెందిన సుందరి ఇంతవరకు ప్రపంచ సుందరిగా ఎన్నికకావడం జరగలేదు. అమెరికా వస్తే, ఇంత వరకు ఒక అమెరికా అతివకే ఆ గౌరవం లభించలేదు. కాగా, బొంబాయికి చెందిన మెడికల్ కాలేజి విద్యార్థిని మిస్ రీటా ఫరియా ఇండియాకే కాక, ఆసియాకుకూడా ఈ తొలి గౌరవాన్ని సాధించిందని చెప్పాలి.

"ఈవ్స్" వారపత్రికలో ఈ పోటీలను గురించి పడిన ప్రకటనను చదివి దాపలోని కూనమ్మ పూర్తి చేసినప్పుడు, తనకు ఇంత మహాదృష్టం లభిస్తుందని అమె అనుకోలేదట. ఫరియా తల్లి కూడా "కానీలే, పోటీకెళ్ళు! నీ కెక్కడ అదృష్టం వస్తుందిలే!" అన్నదట. అయితే, తమాషాకోసం, ఒకసారి లండన్ చూద్దామన్న తహతహలాంతోనే ఆమె పోటీచేసిందట.

రీటా పుట్టి అయిదుగురు ఎనిమిది అంగుళాలు. ఆమెకు నీలికళ్ళు. ఆమెతోపాటు పోటీలో మరి 50 మంది దేశాల సుందరీమణులు పాల్గొన్నారు. ఈ మెతో ఇంచుమించు ఈడైన అందాల యువతియు గొప్పదియా నుంచి వచ్చిన వికిపా.

లండన్‌లో జరిగిన ఈ పోటీలో పదిమంది న్యాయమూర్తులు ప్రపంచం సుందరిని ఎన్నుకున్నారు. ప్రపంచ సుందరిగా ఎన్నికైనందుకు రీటాకు 52 వేల రూపాయలు లభిస్తాయి. అంతేకాక, ఆమెకు ఒక ట్రోఫీ బహూకరించబడింది. పోతే, ఆమె దరించిన ఎర్రని బంగారు రంగు దీరెకు కూడా ఒక పెండెక్కవు బహుమతిగా లభించింది.

ప్రపంచ సుందరిగా ఎన్నికకాగానే ఆమె ఉప్పి తబ్బిబ్బయిపోలేదు. ఆమె గంభీరంగా, కనిపించీ కనిపించని చిరునవ్వుతో కూర్చున్నది. ఆమె గాంభీర్యం న్యాయమూర్తులకు, పరిశీలకులకు ఆశ్చర్యం గొలిపింది. "మంచి గడుసుపిల్ల!" అనుకున్నారు. అందువల్లనే, ఫరియా తుదనైకి మోహిని మాత్రమే కాక, తెలివిగల అమ్మాయి అని 40 లక్షల ప్రజల ప్రచారంగల లండన్ "డెయిలీ ఎక్స్‌ప్రెస్" పత్రిక వ్రాసింది.

ఎన్నిక కాగానే రీటాకు ప్రపంచ పర్యటనకు ఆహ్వానం వచ్చింది. అంతేకాకుండా, పరిశోధన ప్రకటించిన గంటలోపుగా ఒక చిత్ర నిర్మాత ఆమెవద్దకువచ్చి, ఆమెను తనచిత్రంలోకి తీసుకుంటానన్నాడు. కాని, ఆమె ఏ విషయంలోను నిర్ణయానికి రాలేదు. అసలు పరిశీలలో పటించడమంటే ఆమెకు యిష్టం లేదట. పోతే, ప్రపంచపర్యటన విషయం కూడా ఆమె తన తల్లిదండ్రులతోను, ప్రియునితోను చర్చించాకనే నిర్ణయించవలసి వస్తుంది.

అన్నట్టు, ఫరియా అన్నర్ లోబో అనే 28 సంవత్సరాల వయస్సుగల బెంగాలీ యువకుడి ప్రేమించింది. అతడు శీఘ్రమే తోటల యజమాని. తమ ఉభయులకు వచ్చేజూన్‌లో వివాహం జరగబోతున్నట్టు ఫరియా అన్నది.

ఫరియా వయస్సు 23 సంవత్సరాలు.

—పి

"కర్షక సింహుడు"

గోరఖ్‌పూరు, నవంబరు 22— అత్యంత విశ్వాసంతో పట్టుదలతో ఎట్టి కార్యమైనా సులభసాధ్యం కాగలదన్న విషయాన్ని ఒక విద్యార్థి వివరించిన ఉదంతమొకటి తెలియవచ్చింది.

ఆతనిది అజాంగర్ జిల్లా మార్పూరు గ్రామం. మూడేండ్ల కొండగల యువకుడు.

ఈ యేడు ఆ గ్రామం అనావృష్టికి లోనైంది. వరిచేలన్నీ ఎండిపోవడం ప్రారంభమైనాయి. అది గమనించిన ఆ విద్యార్థి నిరాశ చెందకుండా తన పొలాన్ని కాపాడుకొనడానికి కృత సంకల్పుడైనాడు.

ఆతడు డబ్బు అప్పుచేసి, మోటపంపుకొని పొలం వద్ద అమర్చాడు. దాని సహాయంతో అతడు పొలానికి తన మూడెకరాలలోని వరిపైరును రక్షించుకున్నాడు.

"రేషనింగ్ పథకానికి స్వస్తి చెప్పలేదు"

లోకసభలో శ్రీ గోవిందమీనన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 22— దేశంలోని అన్ని నగరాలలోను, పట్టణాలలోను చట్టబద్ధమైన ఆహారపదార్థాల రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఏర్పాటుచేసిన పథకానికి స్వస్తిచెప్పకు జరగలేదని, వాయిదా వేయబడిందని ఆహార, వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు లోకసభలో వెల్లడించారు.

ఆహార పదార్థాల రేషనింగును క్రమేపీ అన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలన్న నిర్ణయానికి స్వస్తి చెప్పడం జరిగిందా అని శ్రీ ఆంధ్రప్రదేశ్ లేవనెత్తిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ గోవిందమీనన్ పైవిషయాన్ని తెలియజేశారు.

ఆత్యంతిక పరిస్థితిలో ఆహారపదార్థాల సప్లయి చేసి పరిమితం చేయబడిన దృష్ట్యా, ప్రస్తుతం రేషనింగ్ పథకాన్ని ప్రభుత్వం అమలుపరచడం లేదని చెప్పారు. అయితే ఆహార పదార్థాల సప్లయి సమృద్ధిగా వున్నప్పుడు రేషనింగ్ పథకం తప్పక చేపట్టబడగలదని అయన ప్రకటించారు.

కేంద్రం, రాష్ట్రాల స్థాయిలలో అఖిలపక్ష పరిశీలన కమిటీలన్నా ఏర్పాటు చేయాలని శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ చేసిన సూచనను శ్రీ గోవిందమీనన్ తోసిపుచ్చారు.

ప్రభుత్వం నియమించిన వ్యవసాయధరల కమిషన్ ఈ విషయమై పరిశీలిస్తున్నదని అయన చెప్పారు.

వ్యవసాయ ధరల కమిషన్‌లో రైతులకు ప్రాతినిధ్యం లేకపోవడం గురించి శ్రీ కిషోరీ మిశ్రా ప్రశ్నించారు. కమిషన్‌లో అనేక మంది ఆర్థికవేత్తలున్నారని, వినియోగదారుల, ఉత్పత్తిదారుల ప్రయోజనాలను వారు పరిగణనకు తీసుకొంటున్నారని, ఇవి ఒప్పుకునేలకు వచ్చిందిన వాస్తవత అని శ్రీ గోవిందమీనన్ తెలియజేశారు.

అన్ని మతాల వారికి ఒకే విధమైన వివాహ నిబంధనావళి

రూపొందించడంలో జాప్యం జరుగుతున్నందుకు రాజ్యసభలో పలువురి విమర్శ

న్యూఢిల్లీ, నవంబర్ 21— దేశంలోని అన్ని మతాలవారికి ఒకే విధమైన వివాహ నిబంధనావళిని రూపొందించడంలో జరుగుతున్న జాప్యానికి కన్న రాజ్యసభలో పలువురు సభ్యులు కోపోద్రిక్తులై పరుషంగా విమర్శించారు. న్యాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పాఠక్ ఎదుర్కొన వలసివచ్చింది.

అన్ని మతాలవారికి ఒకే విధమైన వివాహ నిబంధనావళి

వియత్నాంలో శాంతిసాధనకు ఉథాంట్ ప్రతిపాదనలు

అమెరికాలోని విద్య, పారిశ్రామిక రంగాలకు చెందిన 100 మంది సమర్థన

న్యూయార్క్, నవంబర్ 22 —

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానదాడులను నిలిపివేసి రంగోవహా వియత్నాంలో శాంతిసాధనకు సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేసిన ప్రతిపాదనను అమెరికా విద్యా, పారిశ్రామిక రంగాలకు, మత సంస్థలకు చెందిన వందమంది ప్రముఖులు బలపరిచారు.

రెండవదశ కూడా ప్రధానకార్యదర్శి వదనిని ఉథాంట్ కోరుతున్నారని కోరుతూ వియత్నాం సమస్యపై సంప్రదింపు జరిపేందుకు మైత్రిపూర్వకమైన, ఆదరణయోగ్యమైన వాతావరణాన్ని త్వరలో కలుగజేసేందుకు ప్రయత్నిస్తామని వారు పేర్కొన్నారు.

"శాంతి పరిరక్షణకు, సమితి ఆర్థిక పరిస్థితి బాగుపడడానికి, వియత్నాం సమస్య పరిష్కారానికి మీరు తీసుకొన్న చొరవకి అభినందనీయమైన సహాయం అందించగలదని ఆశిస్తున్నాము" అని ఆయన ఉథాంట్‌కు ఒక ప్రత్యేక లేఖ వ్రాశారు.

ఉత్తర వియత్నాం సైనికుల తరిమివేత

సైగాన్, నవంబర్ 22— అమెరికా సైనిక స్థావరాలం ఒకటి నిన్న తమను చుట్టుముట్టిన ఉత్తర వియత్నాం సైనికులను తరిమివేశాయి. అమెరికన్ సైనికులు పద్దతుగా హెలికాప్టర్లపై యుద్ధవిమానాల పెట్టి ఉత్తర వియత్నాం సైనికులపై బాంబులవర్షం కురిపించారు.

102 మంది ఉత్తరవియత్నాం సైనికుల మృతి

ఈ పోరాటంలో 102 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్లు అమెరికా ప్రకటించింది.

కంబోడియా సరిహద్దు సమీపంలో అమెరికా సైనిక దళం ప్రత్యేక శిబిరం వద్ద ఆకస్మికదాడి ఉత్తరవియత్నాం సైనికులు చుట్టుముట్టి చేతబాంబులు విసిరారు.

సైగాన్‌కు ఉత్తర దిశగా 280 మైళ్ళ దూరంలో పోరాటం జరుగుతున్న స్థలంపై హెలికాప్టర్ విమానాలు నిన్న రాత్రి బాంబులు వేసినట్లు తెలుస్తున్నది.

అమెరికా విద్యా సక నౌకపై గెరిల్లాల కాల్పులు

సైగాన్‌కు ఆగ్నేయ దిశగా 40 మైళ్ళ దూరంలో ఫాక్‌ఫుయా తీరంలో ఒక అమెరికన్ విద్యాసంబంధ నౌకపై మరఫిరంగులతో, చిన్న ఆయుధాలతోను గెరిల్లాలు కాల్పులు జరిపారు.

ఈ కాల్పులు సముద్రతీరంనుంచి జరిగినట్లు తెలుస్తున్నది.

వియత్నాంలో గెరిల్లాల కేంద్రమని భావిస్తున్న తమిళాలపై బి-52 బాంబర్ విమానాలు నిన్న రెండుసార్లు దాడిచేసినట్లు అమెరికా ప్రతినిధి ప్రకటించారు.

అమెరికా సైనికులకు, ఉత్తర వియత్నాంకు సైనికులకు మధ్య జెనెంగ్ నదిపై సమీపంలో ప్రారంభమైన పోరాటం నిలిచిపోయినట్లు అమెరికా సైనిక ప్రతినిధి నిన్న రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత ప్రకటించారు.

థ్వాంగ్ టి, థియన్ రాష్ట్రాలకు అమెరికా సేనలకు నష్టాలు

థ్వాంగ్‌ట్రి థియన్ రాష్ట్రాలలో ఈనెలలో జూన్, జులై ఆగస్టు మాసాలలో 3066 మంది అమెరికన్ సైనికులతో సహా 3700 మంది శత్రు సైనికులను నిర్మూలించినట్లు దక్షిణ వియత్నాం ప్రభుత్వ వైద్యశాఖ ప్రకటించింది. ఆ రెండు రాష్ట్రాలలో 454 గ్రామాలను దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధులు ఉత్తరవియత్నాం సైనికుల చేతులనుండి విడిపించినట్లు వివరించారు.

180 మంది గెరిల్లాల మృతి

వియత్కాంగ్ గ్రామంపై అమెరికన్, దక్షిణ వియత్నాం విమానాలు గత శనివారం మూడుగంటలు పాటు దాడి చేసిన ఫలితంగా 180 మంది గెరిల్లాలు మరణించారు.

హానోయ్ సమీపంలో అమెరికన్ గూఢచారి విమానం కూల్చివేత

హాంకాంగ్, నవంబరు 22 — హానోయ్ ప్రాంతాలలో ఉత్తర వియత్నాం సాయుధ దళాలు నిన్న అమెరికన్ గూఢచారి విమానాన్ని కూల్చివేసినట్లు ఉత్తర వియత్నాం వార్తాసంస్థ ప్రకటించింది.

ఉత్తర వియత్నాంలో కూల్చివేయబడిన గూఢచారి విమానాలలో అది 30వ విమానం.

వియత్నాంలో అమెరికా అప్రకటితయుద్ధం : రుమేనియా ప్రెసిడెంట్ విమర్శ

కరాచీ, నవంబర్ 21— వియత్నాంలో అమెరికా అప్రకటిత యుద్ధం జరపడంవల్ల ప్రపంచశాంతి, భద్రతలకు భంగం వాటిల్లిందని రుమేనియా ప్రెసిడెంట్ చౌషెస్కూయిలో విమర్శించారు.

అంతర్జాతీయ రంగంలో ఆధిపత్యం అయిదు రోజుల పర్యటనకు అతడు నిన్న ఇక్కడికి వచ్చాడు.

ఢిల్లీలో జ్ఞానశాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా మండలి సమావేశంలో

ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరా గాంధి, ప్రధానికి కుడిప్రక్క విద్యాశాఖ మంత్రి శ్రీ చాగ్లా, ఎడమ ప్రక్క డాక్టర్ ఎస్ భగవంతం చిత్రంలో చూడవచ్చు

ప్రధాని ఇందిరా గాంధి ప్రారంభించిన జనుబాధితుల సహాయనిధికి వస్త్రరూపంలో చేరిన విరాళాలు. ప్రధానికి, విరాళాలను సమర్పించిన మహిళలను చూడవచ్చు

ఇండియా, పాకిస్తాన్‌లకు అయుధాల సప్లయి

అమెరికా, పశ్చిమ జర్మనీలు ఇంకా ఆంక్షలనుతొలగించలేదట

న్యూఢిల్లీ, నవంబర్ 22 — ఇండియా, పాకిస్తాన్‌కు ఆయుధాల సరఫరాపై విధించిన ఆంక్షలను అమెరికా, కెనడా, పశ్చిమ జర్మనీ మినహాగా తక్కిన అన్ని పశ్చిమ రాజ్యాలు సడలించేశాయి.

ఈ విషయాన్ని లోకసభలో శ్రీ వి. సి. బరూచా ప్రశ్నకు సమాధానమిస్తూ రక్షణ మంత్రి శ్రీ సర్దార్ స్వరణ్‌సింగ్ తెలియజేశారు.

పశ్చిమ జర్మనీ సమీపంలో కొన్ని రకాల ఆయుధాలు, ఆయుధ సామగ్రి ఎగుమతులపై నిషేధాలు ఇంకా అమలులోనే వున్నాయని అమెరికా, కెనడాలు కూడా మారణాయుధాలను సప్లయిచేయడం లేదని, పరిపాలనపరమైన ఆయుధోపకరణాలను మాత్రమే అవి సరఫరా చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు.

తారాపూరు అణుశక్తి కేంద్రం

నిర్మాణం నిర్ణీతకాలానికే పూర్తికాగలదని వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 22—పాకిస్తాన్ గత సంవత్సరం జరిగిన సంఘర్షణవల్ల తలెత్తిన పరిస్థితి కారణంగా తారాపూరు అణుశక్తి కేంద్రం నిర్మాణం నిర్ణీతకాలానికే పూర్తి కాగలదని ప్రధాని సెక్రటేరియట్ కార్యదర్శి డాక్టర్ బరూచా పార్లమెంటులో తెలిపారు.

ఇప్పటికి అణుశక్తి కేంద్రం నిర్మాణంలో 70 శాతం పని పూర్తికావడం జరిగింది. రూపాయి విలువ తగ్గింపువల్ల ఏర్పడిన పరిణామాలతో సహా, ఈ అణుశక్తి కేంద్రం నిర్మాణానికి సుమారు రు. 64.50 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడింది.

దీనికి అదనంగా అణుశక్తి కేంద్రానికి అవసరమయిన ఇంధనానికి మరి కోటి రూపాయలు ఖర్చు కాగలదు.

అమెరికాకు చెందిన జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీకి ఇండియాకు చెందిన ఇంటర్నేషనల్ జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ సుమారు రు. 68.63 కోట్లు చెల్లించవలసి వున్నది.

లోకసభనుంచి శ్రీ లిమాయే బహిష్కరణ

స్పీకర్ ఆదేశాన్ని పాటించనందుకు

న్యూఢిల్లీ నవంబర్ 22 — స్పీకర్ అనుమతి లేకుండా సభలో ఒక విషయంపై ప్రసంగించడానికి వీలుమాడుతూ ప్రయత్నించగా ఎస్. ఎస్. పి. పక్షనాయకుడు శ్రీ నాథ్ లిమాయేను నిన్న స్పీకర్ లోకసభనుంచి బహిష్కరించారు.

శ్రీ లిమాయే తన బహిష్కరణ సమయంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని చెబుతూ పరిస్థితిని ఉత్తర్యను ఉల్లంఘిస్తూ ఒక నివేదిక నుంచి కొంత భాగాన్ని చదవడం ప్రారంభించగా స్పీకర్ శ్రీ లిమాయేను సభనుంచి వెళ్ళమని ఆదేశించారు. శ్రీ లిమాయే వెళ్ళడానికి నిరాకరించారు.

ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వం సమస్య

పరిశీలనకు ఉన్నతస్థాయి సంఘం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు అమెరికా సమర్థన

న్యూయార్క్, నవంబరు 22—

ఐక్యరాజ్య సమితిలో చైనా ప్రాతినిధ్యం సమస్యను గురించి పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆరు రాజ్యాలు చేసిన ప్రతిపాదనను అమెరికా బలపరచింది

బెల్జియం, బొలీవియా, బ్రెజిల్, ఇటలీ, బ్రిటాన్ మొదలగు జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని పీకింగ్‌కు తరచు బలపరిచే అల్బేనియా స్పాన్సరు చేస్తున్నది.

చైనా ప్రాతినిధ్యం సమస్యపై జనరల్ అసెంబ్లీలో నిన్న తరిగి చర్చ ప్రారంభమైనప్పుడు అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ మాట్లాడుతూ ఇటలీ, కెనడా దేశాలు ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని తాము బలపరచగలమని చెప్పారు.

బహుజాతుల తమంచి కొమిన్‌టాంగ్ చైనాను బహిష్కరించి, పీకింగ్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని అల్బేనియా ప్రతిపాదించిన తీర్మానాన్ని గోల్డ్‌బర్గ్ విమర్శించారు. అది సమితి ప్రణాళికను పరిధ్వంసం అయినదానిగా పేర్కొన్నారు.

చైనా ప్రాతినిధ్యం విషయంలో ఎట్టి నిర్ణయం గైకొనడానికైనా జనరల్ అసెంబ్లీలో మూడవ రెండువంతుల మెజారిటీ అవసరమని గోల్డ్‌బర్గ్ పేర్కొన్నాడు.

సమితిలో చైనా ప్రాతినిధ్యం సమస్యను గురించి పరిశీలించడానికి ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న ఇటలీ ప్రతిపాదనను గోల్డ్‌బర్గ్ బలపరిచారు.

చైనా ప్రాతినిధ్యం సమస్యను నిర్మాణాత్మకంగా, సమితి ప్రణాళికకు అనుగుణంగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరు, కోలారు బంగారు గనులు మున్నగు ప్రాంతాలలో అమలులోవున్న రేషనింగ్ పద్ధతిని కొనసాగించడానికి నిర్ణయించినట్లు మైసూరు ఆహార మంత్రి శ్రీ బి. రి. జెట్టి ప్రకటించారు.

"ఇజ్రాయెల్‌పై ఆర్థిక ఆంక్షలు విధించాలి"

—భద్రతాసంఘానికి జోర్డాన్ విజ్ఞప్తి

న్యూయార్క్, నవంబర్ 22—

తమ భూభాగంలోకి ఇజ్రాయెల్ 13 వ తేదీన దాడిచేసి నందుకు దానిపై ఆర్థిక ఆంక్షలు విధించాలని జోర్డాన్ నిన్న భద్రతా సంఘాన్ని కోరింది.

జోర్డాన్ ప్రతినిధి డాక్టర్ మహమ్మద్ ఎల్‌ఫార్రా భద్రతా సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ కానాలని తమ భూభాగంపై దాడిచేసినందుకు ఇజ్రాయెల్‌ను అరికట్టాలని కూడా కోరారు.

భద్రతా సంఘం ఇంకా ఈ క్రింది చర్యలు గైకొనాలని డాక్టర్ ఎల్‌ఫార్రా సూచించారు.

1. ఇజ్రాయెల్ తన ఒప్పందాలకు అనుగుణంగా వ్యవహరించడంలో విఫలమైనందుకు భద్రతా సంఘం తన తీవ్ర ఆందోళనను వ్యక్తంచేయాలి.

2 జోర్డాన్‌పై దాడి సమితి ప్రణాళికను, శాంతి ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లుగా గుర్తించాలి.

3. ఆ దాడి సమితి ప్రణాళికను అనుసరించి జరుగలేదు అని వ్యవహరించాలి.

ఇజ్రాయెల్‌ను అరికట్టాలని, శాంతిని పరిరక్షిస్తూ జోర్డాన్‌కు కూడా విజ్ఞప్తి చేసే తీర్మానం చేయడానికి ఆయన వ్యతిరేకించారు. భద్రతా సంఘం ఇజ్రాయెల్‌పై తాము చేసిన ఫిర్యాదులను గురించి మాత్రమే పరిశీలించాలని డాక్టర్ ఫారా చెప్పారు.

మధ్యప్రాచ్య సమస్యల విషయంలో లోగడ ఆమోదించినటి తీర్మానాలు విషమమైనట్లు ఋజువైనవని, అందువల్ల మరింత నిష్పక్షపాతమైన చర్యలు గైకొనాలని ఆయన పేర్కొన్నారు.

అమెరికా విధానాన్ని గురించి ఇటీవల వెలువడిన కొన్ని వార్తలు తమకు ఆందోళన కలిగించినవని ఆయన అన్నారు. తమ భూభాగంపై ఇటీవల దాడి చేసిన సందర్భంలో ఇజ్రాయెల్ ఉపయోగించిన ట్యాంకులలో 16 అమెరికావేనని డాక్టర్ ఎల్‌ఫార్రా పేర్కొన్నారు.

తాము పాటన్ ట్యాంకులను వినియోగించడం లేదని పేర్కొంటూ ఇజ్రాయెల్ ప్రతినిధి మైఖేల్ కాను భద్రతాసంఘానికి ఒక లేఖ వ్రాశారు. తమవేనని 40 ట్యాంకులను మాత్రమే ఉపయోగించినదని వాటిలో పాటన్ ట్యాంకులు లేవని ఆయన చెప్పారు.

ఈ దాడిలో 97 మంది జోర్డాన్ పౌరులు గాయపడినట్లు ముందుగా వార్తలు వచ్చాయి కాని ఇవి వార్తా ప్రచారంలోకి వస్తున్నకొద్దీ గాయపడినవారి సంఖ్య 17 మాత్రమేనని నిన్న బహిర్యగ్రాజ్యసమితిలో వెల్లడైనది. ఈ దాడిలో మొత్తం 18 మంది జోర్డాన్ జాతీయులు మరణించారని, 54 మంది గాయపడినారని ఇజ్రాయెల్ ప్రతినిధి తన లేఖలో పేర్కొన్నారు.

ఇజ్రాయెల్ దాడిని లోగడ అరబ్ దేశాలు తమపైచేసిన దాడులలో పేరుగా వర్గీకరించబడినదని మైఖేల్ కాను చెప్పారు.

ఇజ్రాయెల్ భూభాగంలోకి అరబ్ దళాలు జరిపిన దాడులనుగురించి, తాము ఇజ్రాయెల్‌తో యుద్ధం జరుపుతున్నామని అరబ్ ప్రభుత్వాలు చేసిన ప్రకటనలనుగురించి ఆయన ఉదహరించారు.

అరబ్ రిపబ్లిక్, సిరియాలకు జోర్డాన్ అభ్యర్థన

అమ్మాన్, నవంబర్ 22— జోర్డాన్‌పై ఇజ్రాయెల్ జరిగి దాడులుచేసిన సమయంలో తమకు విమానాలద్వారా రక్షణ కల్పించవలసిందిగా అరబ్ రిపబ్లిక్ సిరియాలను జోర్డాన్ అర్థించగలదని జోర్డాన్ ప్రధాని వాసిఫ్ తల్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇటీవల జరిగిన ఇజ్రాయెల్‌దాడి సమైక్య అరబ్ దేశాలకు ఒక పరీక్షలని జోర్డాన్ ప్రధాని శ్రీ టెల్ అన్నారు.

గుజరాత్ వ్యవసాయ మంత్రి శ్రీ యు. పాటిల్ నవంబర్ 20 వ తేదీన మట్లాడుతూ పెక్కు ప్రాంతాలు తడుపగా రెండవ పంట కూడా అనావృష్టికి గురికావడంవల్ల ఈ సంవత్సరం గుజరాత్ మరింత క్లిష్టస్థితిని ఎదుర్కొంటున్నదని పేర్కొన్నట్లు అమ్రేలి వార్త.

పరోక్ష స్వతంత్ర పార్టీ శాసనసభ్యుని రాజీనామా

హైదరాబాద్, నవంబర్ 22— శాసనసభలోని మరొక స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ రోణంకి సత్యనారాయణ తన సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు స్పీకర్ శ్రీ వి. వి. సుబ్బారెడ్డి నిన్న ప్రకటించారు.

స్వతంత్ర పార్టీ సభ్యులు 15 మందిలో కొమ్మిశెట్టి ఇప్పటికే రాజీనామా చేశారు. శ్రీ ఆర్. సత్యనారాయణ ఇప్పుడు వున్నారు.

దీనితో రాజీనామాలు చేసిన ప్రతినిధుల సంఖ్య 70 కి పెరిగింది. వీరిలో 68 మంది ఉపఎన్నికలలో పోటీచేయడానికి సిద్ధమవుతున్నారు. మిగిలిన ఇద్దరు గోవర్ధన్ విశేషం విషయం మీద రాజీనామా చేశారు.

మరొక స్వతంత్ర సభ్యుడు శ్రీ కె. హనుమంతరెడ్డి కూడా స్పీకర్‌కు తన రాజీనామా సమర్పించినట్లు తెలుస్తున్నది.

అన్ని విధాలా, ముఖ్యంగా పరిశ్రమలలో కేంద్రంనుంచి తగిన సాయం పొందడంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలను అణచివేసిందని శ్రీ హనుమంతరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

హౌస్‌సర్జన్ల వేతనాలు

హెచ్చించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్టు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, నవంబర్ 22— ప్రభుత్వ ఆస్పత్రులలోని హౌస్‌సర్జన్ల వేతనాలను పెంచే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. రామప్రసాద్ నిన్న అసెంబ్లీలో ప్రకటించారు.

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ప్రతిపాదించిన కాలింగ్ అటెన్షన్ తీర్మానానికి సమాధానంగా శ్రీ కె. రామప్రసాద్ ఒక ప్రకటనచేస్తూ హౌస్‌సర్జన్ల వేతనాలను నెలకు 150 రూపాయల నుంచి 200 రూపాయలకు పెంచాలని వైద్యశాఖ డైరెక్టర్ సిఫారసు చేశారని, ఈ విషయం ప్రభుత్వం పరిశీలనలో వున్నదని అన్నారు.

ఈ ప్రతిపాదన అమోదిస్తే ప్రభుత్వానికి సాలీనా అదనంగా అయిదు లక్షల రూపాయలు ఖర్చుకాగలదన్నారు.

తమ వేతనాలను నెలకు 250 రూపాయలకు పెంచాలని కోరుతూ ఈ నెల 25 వ తేదీనుంచి సమ్మె చేయాలని హౌస్‌సర్జన్లు నిర్ణయించారు.

కేరళకు ప్రతినెలా 40 వేలటన్నుల బియ్యం

తిరువనంతపురం, నవంబర్ 22. రాబోవు మూడు, నాలుగు మాసాలలో ప్రతినెలా 40 వేల టన్నుల బియ్యాన్ని కేరళ రాష్ట్రానికి సరఫరా చేయడానికి ఆంధ్రప్రదేశ్ వాగ్దానం చేసింది.

న్యూఢిల్లీనుంచి నిన్న ఇక్కడకు తిరిగివచ్చిన కేరళ గవర్నర్ వలపాల రామకృష్ణ శ్రీ రామకృష్ణారావు ఈ విషయాన్ని ప్రకటిస్తూ తాము ఢిల్లీనుంచి తమ్మా హైదరాబాద్‌లో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని కేరళకు బియ్యం సరఫరాపై చర్చించామన్నారు.

నైజీరియా ఆఫ్రికా పాలన బాధ్యతల నిర్వహణకు సమితిసంఘం ఏర్పాటు

—ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల విస్మయం

న్యూయార్క్, నవంబర్ 22—

నైజీరియా ప్రజలకు స్వయంనిర్ణయాధికారం ద్వారా ఎలా స్వాతంత్ర్య ప్రదానం చేయాలన్న విషయమై పరిశీలించడానికి జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు నిన్న 14 రాజ్యాలతో వియమించిన కమిటీపట్ల ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలవారు విస్మయం వెలిబుచ్చారు.

నైజీరియా ప్రజలకు స్వాతంత్ర్య ప్రదానం చేయడానికి వీలో ఒక సత్వరపద్ధతి గైకొనడం అవసరమని భావిస్తూన్న ఆఫ్రో-ఆసియన్ రాజ్యాలవారికి వత్వాక్ ప్రకటించిన కమిటి కొంత ఆందోళనను కూడా కల్గించింది.

నైజీరియాపై దక్షిణాఫ్రికా పాలనాధికారాన్ని తొలగిస్తూ, దాని బాధ్యతలను బహిర్రాజ్యసమితి నిర్వహించాలని లోగడ జనరల్ అసెంబ్లీ నిర్ణయించింది.

జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఈ క్రింది కీలతో ఆ కమిటిని ఏర్పాటుచేశారు; కెనడా, చిలీ, ఎథియోపియా, ఇటలీ, యోగోస్లావియా, ఫిన్లాండ్, జపాన్, మెక్సికో, నైజీరియా, పాకిస్తాన్, సెనెగెల్, సోవియట్ యూనియన్, అరబ్‌రిపబ్లిక్, అమెరికా.

ఈ కమిటీలో వున్న రాజ్యాలవారు సంతృప్తి వెలిబుచ్చారు. అయితే నైజీరియా ఆఫ్రికాసమస్యపై ఇన్ని సంవత్సరాలుగా సమితిలో ప్రముఖపాత్ర వహించిన దేశాలలో ఆఫ్రోఆసియాలకు చోటు దొరకక ఈ కమిటీలో ప్రాతినిధ్యంలేదు.

అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ ఈ కమిటీ గురించి ఒక ప్రకటనచేస్తూ ఈ కమిటి తన బాధ్యతలను శీఘ్రగతిని నిర్వహించగలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు.

అమెరికా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన గోల్డ్‌బర్గ్ 1974 లో వీగో సమస్యపై ఏథెన్సు ఉపయోగించారో అదే భావను ఇప్పుడు కూడా ఉపయోగించారు. అమెరికన్‌ల అభిప్రాయపడుతున్నారు.

ఈ కమిటీలో వున్నవారు శ్రద్ధాశక్తులు ఇందియాకు లేవనటికి, ఇందియాను తప్పక ఈ కమిటీలో చేర్చుకొనాలని కొన్ని ఆఫ్రికన్ దేశాలు వత్వాక్‌పై వత్తిడి తీసుకొనివచ్చాయి

పాకిస్తాన్ లేకుండా ఇండియాను ఈకమిటీలో చేర్చకూడదని ఒకరిలో వత్వాక్ చెప్పినట్లు తెలుస్తున్నది. ఇండియా ఏ కమిటీలైనా భద్రతాసంఘం సభ్యులు లొంగుదిశకొట్టి నైజీరియా ఆఫ్రికా సమస్యనుగురించి అక్కడి ఇండియా చర్చించరాదని, అందువల్ల పాకిస్తాన్‌ను ఈ కమిటీలో చేర్చుకున్నట్లు ఆయన వాదించారు.

అయితే అదేసమయంలో భద్రతాసంఘంలో శాశ్వతసభ్యులుగాని నాలుగుదేశాలు—కెనడా, జపాన్, నైజీరియా ఇథియోపియా - ఈ కమిటీలో ప్రాతినిధ్యమిచ్చారు.

పరదీప్ రేవు

పరదీప్ (ఒరిస్సా), నవంబర్ 22 — ఇటీవల ఇక్కడ కొత్తగా నిర్మించిన పరదీప్ రేవును నిన్న ప్రారంభోత్సవం జరపబడింది.

గ్రీన్ నౌక "ఏయోస్"లోకి 15 మేటమ్ముల కాకినాయి ఎగుమతి చేయడంతో పరదీప్ రేవు నౌకల రాకపోకలు ప్రారంభమైనాయి.

మధ్యాహ్నం 12 గంటలకు ఈ నౌక హార్బర్‌లో లంగరు వేయబడింది. 14:00 టన్నుల కాకినాయి తీసుకొని ఈ నౌక నేడు జపాన్ బయలుదేరవలసివున్నది.

గడియారం రు. 6/- లు మాత్రమే

మా యెయిన్ విస్వాస్ స్కీమ్ క్రింద, 15 జ్యూవెల్స్, అయిదు సంవత్సరాల గ్యారంటీగల రిస్ట్ వాచ్‌ను ఖరీదు రు. 6/- లకే పొందవచ్చు. పోస్టేజి రు. 1-25 పై. అదనం. మా హనీమూన్ పెంటు ప్రచారానికి ఈ స్కీము ప్రారంభించబడినది. పరిమిత కాలం సొమ్ము వాపసు చేయబడుతుంది.

London Trading Agency,
Watch Suppliers (A.I.V.)
P.B.No. 86 Jullundur City.

ఆంధ్ర శాసనసభలో కొద్ది నిమిషాలలో 4 బిల్లుల ఆమోదం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22—నిన్న శాసనసభ కార్యక్రమాలు ముగిసడానికి ముందు కొద్ది నిమిషాలలోనే శాసనసభ సంతకు అధికారం బిల్లును ఆమోదించింది.

సభ వాయిదాపడేటప్పటికి ప్రతిపక్ష సభ్యుల స్థానాలు మొత్తం 82 భాగంవుండగా 215 మంది సభ్యులుగల కాంగ్రెసు స్థానాలలో 16 మంది మాత్రమే సభలో వున్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రవేశపెట్టిన రాజీనామా సమ్మెల నివారణ బిల్లు, మోటార్ వెహికిల్ టాక్సేషన్ సవరణ బిల్లులపై ఎవరూ మాట్లాడకపోవడంతో నిమిషాలలోనే ఆమోదింపబడ్డాయి.

పరి రెండు బిల్లులు, ఉస్మానియా యూనివర్సిటి చట్టం (మూడవ సవరణ) బిల్లు, శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ చట్టం (సవరణ బిల్లు)లను విద్యాశాఖ మంత్రి శ్రీ జంగారెడ్డి ప్రవేశపెట్టారు.

వీటిలో మొదటి బిల్లుపై ప్రసంగించిన ఒకేఒక సభ్యుడు శ్రీ బద్దం శ్రీనివాసమూర్తి, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు ఇటీవల జరిపిన ఆందోళనను వివరించారు. శాసనసభ హక్కులను అల్లంఘించడంలో సమాచారమైన చర్యలు జరుగుతున్నారని అన్నారు.

స్వయం ప్రతిపత్తిగల సంస్థలలో పనిచేస్తున్న వారు ఏయూ ప్రభుత్వోద్యోగులు కూడా అనే సభ్యుడు వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఒక బిల్లుపై కూలంకషమైన చర్చ జరిగి, దానిని ఆమోదించిన తర్వాత ప్రతిపాదించారు దానిని గౌరవించాలని ఆయన అన్నారు.

తర్వాత ఈ బిల్లులను ఆమోదించారు. అంతకు ముందు సభవారు ఆంధ్రప్రదేశ్ అటవీ బిల్లును ఆమోదించారు.

పెండరు నోటీసు

తెలాలి మునిసిపాలిటీ

ఈ మునిసిపాలిటికి బ్లీచింగు పౌడరు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 29-11-66 తేదీ సాయంత్రం 4 గం॥ వరకు స్వీకరించబడును. ధరావతు రు. 60/- షెడ్యూలు రేటు రు. 1/- వివరములు ఆఫీసువారు తెలుపుకొనవచ్చును.

(స) పి. నాగభూషణరావు,
చైర్మన్ & సైబిల్ ఆఫీసరు,
తెలాలి మునిసిపాలిటి, ది 18-11-66.

పేరు మార్పు

నెల్లూరు జిల్లా, నెలూరు II టౌన్ బ్రాంచి స్టేషన్, పబ్లిక్ పెట్రోలియం లిమిటెడ్ వీధి నెం. 1/81 ఇంటి నం॥ నివసించు నా, నెల్లూరు ప్రతిభాశాలి గుర్రాలా వుపయోగిస్తూ అంగడి నిర్వహిస్తున్నాను. వయస్సు 29 సంవత్సరములు. శ్రీ నాగిబూపన్న ఉమార్డ్ దైవ నేను నా ప్రస్తుతపు పేరును పి.కోటు తప్పుగా మార్చుకొనవలసినదని ఇందుమూలముగా ఎల్లరకు తెలియజేయుచున్నాను.

ఇట్లు
అంగడి నరయ్య.

పర్గిశృత ప్రకటనలు

ప్రకటన

శ్రేష్ఠులారా, గుడివాడ తాలూకా, గుడివాడ మండల పరిధిలోనున్న పెదపారుపూడి గ్రామంలో సర్వే నెం. 10/149 నెం. గల యిందిలో కాపురము ఉంటూ వ్యవసాయం వృత్తిగల్గిన పామర్తి నాగేశ్వరరావు అని వ్యవహరించబడుచున్న నేను శ్రీ మల్లిఖార్జునుడు కుమార్తె కాకి నాగేశ్వరరావుగా యున్నప్పటినుండి వ్యవహరించి తోషచున్నాను. యింతమూలముగా ప్రకటించుచున్నాను.

తెలాలి మునిసిపాలిటి

ఈ మునిసిపాలిటికి బ్లీచింగు పౌడరు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 29-11-66 తేదీ సాయంత్రం 4 గం॥ వరకు స్వీకరించబడును. ధరావతు రు. 60/- షెడ్యూలు రేటు రు. 1/- వివరములు ఆఫీసువారు తెలుపుకొనవచ్చును.

(స) పి. నాగభూషణరావు,
చైర్మన్ & సైబిల్ ఆఫీసరు,
తెలాలి మునిసిపాలిటి, ది 18-11-66.

పెండరు నోటీసు

వస్తు గోదాము జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, ఏలూరు వారికి ఏలూరులో నిర్మించబడనున్న రూ. 45 000/- విలువల గోదాము పనులకు 30.11.66 తేది సా॥ 3 గం॥ వరకు సీల్డు టెండరు దరఖాస్తులు కోరబడుచున్నవి.

టెండరు దరఖాస్తు ఫారములు 29.11.66 సా॥ 5 గం॥ వరకు ఆఫీసులో అమ్మబడును. వెల రూ. 10/-.

ఏలూరు.
19-11-66.

(స.) వి. ముత్యాలనాయుడు,
డివిజనల్ రిజిస్ట్రార్ - డివిజనల్ మేనేజరు.

ల్యాబర్తి గ్రామ పంచాయతీ పెండరు నోటీసు

వరంగల్ జిల్లా వరంగల్ తాలూకా, ల్యాబర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈ క్రింద తెలుపబడిన పనులకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వారికి అనుమతి పొందిన వారికి తేది 21-11-1966 మంగళవారము మధ్యాహ్నము 2 గంటలవరకు తీసుకొనబడును. అదేరోజు గం. 3 లకు పెండరు దారుల సమక్షమున పెండర్లు తెరవబడును. పెండర్లు తగినరీతి సంతృప్తి కలిగేలా కాలములో తెలియజేయబడును. పెండర్లు అమోదించుటకు సర్వ హక్కు గల్గిన అధికారము కలదు.

క్ర. సం.	పని పేరు	ఎస్టిమేటు	ధరావతు
1.	గ్రా. పం. ల్యాబర్తి క్రొత్తగా నిర్మించుచున్న కొత్తబస్తి గ్రామమందు అంగన్‌వాడి నిర్మించుట. 12'X20'	రు. 3000/-	రు. 150/-

సంకినేని జగన్నాథరావు,
సర్పంచ్.

చతుర్థ ప్రణాళికకు రష్యా ఆర్థిక సహాయం

త్వరలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, నవంబరు 21—

ఇండియా చతుర్థ ప్రణాళికకు సోవియెట్ యూనియన్ అందజేయగల ఆర్థిక సహకారానికి సంబంధించిన ఒప్పందంపై ఈ నెలాఖరునగాని, డిసెంబరు ప్రారంభంలోగాని సంతకాలు జరగగలవని రష్యా రాయబారి బెనెడిక్టోవ్ నేడు ప్రకటించారు.

బెనెడిక్టోవ్ ఇక్కడ పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ సహాయం ఒప్పందానికి తుదిరూప మివ్వడానికి త్వరలో రష్యా విదేశ ఆర్థిక సహకారశాఖ మంత్రి న్యాబ్‌కోవ న్యూఢిల్లీ రాగలరన్నారు.

ఒప్పందంపై సంతకాలు చేయడానికి రష్యా ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ఇటీవల బెనెడిక్టోవ్ భారత ప్రధానికి తెలిపారు.

ఇండియా చతుర్థప్రణాళికదృష్ట్యా ఏమేరకు సహాయం అందజేయదలచినదో బెనెడిక్టోవ్ సూచించలేకపోయారు.

కాని ఇటీవల వెలువడిన వార్తలప్రకారం మొత్తం 830కోట్లరూపాయలమేరకు ఈసహాయం వుండగలదని దీనిలో తృతీయప్రణాళిక నుంచి చేర్చే మొత్తం కూడా వుంటుందని తెలుస్తున్నది.

ఇండియాకు తృతీయ ప్రణాళికలో రష్యా చేసిన సహాయంలో సుమారు మూడుకోట్ల రూపాయలు ఇంకా ఉపయోగించబడలేదని బెనెడిక్టోవ్ చెప్పారు.

త్వరలో జరుగనున్న ఒప్పందంలో రష్యా సహాయంతో స్థాపించనున్న ప్రాజెక్టుల జాబితా కూడా చేరి వుండగలదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు నల్ల భారతీయ వ్యవసాయ రంగం అభివృద్ధికి చాలా దోహదం అందించగలదని బెనెడిక్టోవ్ చెప్పారు.

అదనంగా నది ప్రభుత్వ విత్తనాల క్షేత్రాలకు, 15 అద్దె కొనుగోలు యంత్రాల స్థాపన కేంద్రాలకు అవసరమైన సాధనాలను, యంత్రాలను సరఫరాచేయడానికి రష్యా అంగీకరించింది.

వాటి ఖరీదు సుమారు అయిదు కోట్ల రూపాయలు వుంటుంది.

వ్యవసాయ రంగంలో అందజేయదగు సహకారాన్ని గురించి భారతీయ, రష్యన్ నిపుణుల ప్రాథమిక పరిశీలనలు జరపడం ఉపయోగకరం కాగలదని రష్యన్ ప్రభుత్వం భావిస్తున్నట్టు బెనెడిక్టోవ్ చెప్పారు.

టోగోలో తిరుగుబాటు

లాటనో, (దహోమీ) నవంబర్ 21 — టోగో ప్రెసిడెంట్ నికలస్ గ్రంట్జ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సైన్యం మద్దతుతో తిరుగుబాటు తలెత్తుతున్నట్టు నేడు లోమ్ రేడియో ప్రకటించింది.

ప్రస్తుత ప్రభుత్వం రాజీనామా చేసి, కొత్తగా ఎన్నికలు జరపాలని ప్రజలు బహిరంగంగా కాంక్షిస్తున్నారని ఆ రేడియో పేర్కొంది.

టోగో ప్రజలు తమ హక్కులను తిరిగి సంపాదించుకొంటూ, జనతంత్రాలకు స్వస్తి చెబుతున్నారని కూడా రేడియో పేర్కొన్నది.

గోవాలో అభిప్రాయ సేకరణ బిల్లు

లోకసభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 21— గోవా, దయ్యూ, డామన్‌ల భవితవ్యం గురించి ప్రజాభిప్రాయసేకరణకు అనువుగా నేడు లోకసభలో బిల్లును ప్రతిపాదించారు.

కేంద్ర హోమ్ మంత్రి శ్రీ చవాన్ తరపున బిల్లును డిప్యూటీ హోమ్‌మంత్రి శ్రీ శుక్లా లోకసభలో ప్రతిపాదించారు.

ఎలెక్షన్ చట్టంలోని నిబంధనలనే ప్రజాభిప్రాయ సేకరణ బిల్లులోని నిబంధనలు వున్నాయి.

బిల్లు ప్రతిపాదన దశలో జనసంఘం సభ్యుడు శ్రీ యు, ఎం. త్రివేది ప్రతిపటించారు. బిల్లును "ప్రజాస్వామ్య రహితమైనదిగా" ఆయన అభివర్ణించారు.

శ్రీ శుక్లా జవాబు చెబుతూ ప్రజల అభిప్రాయం తెలుసుకొనడానికి ఇది అత్యంత సక్రమ మార్గం అని అన్నారు.

ఒకే ఒక ప్రతిపక్ష సభ్యునితో అసెంబ్లీ సమావేశం

హైదరాబాద్ నవంబర్ 21 — రాష్ట్ర అసెంబ్లీ సమావేశానికి నేడు ఒకేఒక ప్రతిపక్షసభ్యుడు హాజరయ్యారు. ఆయన మజ్లిస్ ఇత్తేహాదుల్‌ముస్లిమీన్‌కు చెందిన శ్రీ సలాహుద్దీన్ ఒవైసీ.

ఉక్కుఫ్యాక్టరీ సమస్యపై గత వారంలో 68మంది ప్రతిపక్షసభ్యులతో పాటుగా రాజీనామాచేసిన ప్రతిపక్ష నాయకుని స్థానంలో శ్రీ సలాహుద్దీన్ ఒవైసీ కూర్చున్నారు.

కాంగ్రెస్‌జిల్లాలో 230 గ్రామాలను నవంబరు 20 వ తేదీన గ్రామదానోద్యమానికి విరాళంగా ఇచ్చివేట్టు నిజాం వార్త.



విజయవాడలో నవంబర్ 19, 20, 21 తేదీలలో జరిగిన రంజీ ట్రోఫీలో కేరళపై ఆడిన ఆంధ్ర జట్టు

ఆహార సమస్య పరిష్కారానికి కృషి

దీర్ఘకాలిక చర్యలతో పాటు స్వల్పకాలిక ఏర్పాట్లు జరుగుతున్నట్టు మంత్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 21—

అనావృష్టికి గురైన ప్రాంతాలలో ఆహారం కొరత నివారణకు స్వల్పకాలిక చర్యలను, ఆహార రంగంలో దేశం స్వయం సమృద్ధిని సాధించడానికి దీర్ఘకాలిక చర్యలను కూడా ప్రభుత్వం గైకొంటున్నదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు రాజ్యసభలో చెప్పారు.

ఆహార సమస్యపై జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ అనావృష్టిప్రాంతాలు పెక్కింటిలో ఇటీవల వర్షాలు కురియడం సంతోషదాయక మన్నారు.

రాబి పంటలకు ఈ వర్షాలు ఎంతగానో తోడ్పడగల వన్నారు.

అయితే రానున్న నాలుగైదు నెలలు చాలా గడ్డు కాలమని, ఈ పరిస్థితిని దాటగలితే వీలైనంత వరకు దిగుమతులు చేసుకొనడానికి ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆయన అన్నారు.

రాష్ట్రాలు వాస్తవిక దృక్పథంతో ఆహార ధాన్యాల సంపిణీ పథకాలు రూపొందించాలని ఆయన చెప్పారు.

పథకాలలో ప్రభుత్వం ఎదురులు, విత్తనాలు, పిరువంటి వాటిని రైతులకు సరఫరా చేయవలసిన కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులుకూడా విమర్శించారు.

మిగులు రాష్ట్రాలు ఆహార ధాన్యాల రవాణాపై విధిస్తున్నంతసేపు మండల విధానాన్ని రద్దుచేయాలని కొందరు కోరారు.

మంత్రి సమాధాన మిచ్చిన తర్వాతతీర్మానంపై వచ్చిన సవరణల నన్నిటిని సభవారు త్రోసిపుచ్చారు.

దేశం కాయధాన్యాల విషయంలోనే గాక కూరగాయలు, పాలువంటి వాటిలోకూడా స్వయం సమృద్ధిని సాధించాలని, లేకపోతే ప్రజలకు పోషకాహారం లభించదని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఇప్పుడు రైతులు మరింతగా ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తున్నందుకు తాను సంతోషిస్తున్నా నన్నారు.

ఎకరానికి రెండు మంచి మూడు టన్నుల వరకు పంట పండించాలన్నారు.

వాతావరణ పరిస్థితులవంటి వాటి ప్రభావంవల్ల మన దేశపు ఆహార పరిస్థితి దెబ్బతినకుండా చూడడం అవసరమని ఆయన చెబుతూ గడ్డుకాలంలో ఉపయోగం నిమిత్తం నిల్వలను పెంపొందించాలన్నారు.

మరి అయిదేళ్లలో దేశంలో ఆహారం కొరత వుండబోదని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

బీహార్, ఉత్తర ప్రదేశ్‌లకు తగినంత ఆహారధాన్యాలు సంపిందగలమని ఆయన హామీ ఇచ్చారు.

దేశంలో క్లిష్టంగావున్న ఆహార పరిస్థితిని చక్కబరచడంలో అన్ని రాజకీయ పక్షాల వారు, ప్రజలు సహకరించాలని కేంద్ర మంత్రి తెలిపారు.

విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతి

న్యూఢిల్లీ, నవంబరు 21— విదేశాల నుంచి సాధ్యమైనంత ఎక్కువగా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనాలని ప్రభుత్వం సంకల్పించింది. ఆహార వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి గోవిందమీనన్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

పౌర సరఫరాల దుకాణాల ద్వారాను, రేషన్ షాపుల ద్వారాను ఆహార ధాన్యాల సంపిణీ చేయడానికి, దేశంలో ప్రొక్యూర్‌మెంట్‌ను ఇంకా హెచ్చించడానికి కూడా ప్రభుత్వం సంకల్పించినట్టు ఆయన తెలియజేశారు.

స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ కొక భీమిశ్రా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, దేశంలో ఆహార ధాన్యాల వినియోగంపై జాతీయ సర్వే లేని పక్షంలో నిర్దిష్టమైన కాలంలో దేశంలో ఆహారధాన్యాల పద్దులలో కొరతను సూచించడం సాధ్యం కానిదని శ్రీ గోవిందమీనన్ తెలియజేశారు.

జాతీయ ఆదాయం, ప్రజల ఆహారపు అలవాట్లు మున్నగు అంశాలపై ఆహార ధాన్యాల అవసరాలు ఆధారపడి వున్నాయని, ప్రజలు ఆహారపు అలవాటు, జాతీయ ఆదాయం సంపిణీ దినదినానికి మార్పుచెందుతున్నందువల్ల ఆహారధాన్యాల పద్దులలో కొరత నిర్దిష్టమైన కాలానికి చెప్పడం కష్టమని అన్నారు.

దేశంలో ఆహారధాన్యాల కొరత సంగురించి నిర్దిష్టంగా తెలియనప్పుడు, ఏ ప్రాంతపరికపై ఆహారధాన్యాలను ప్రభుత్వం విడిగాల మంచి దిగుమతి చేసుకుంటున్నదో అని శ్రీ మిశ్రా ఆశ్చర్యంగా ప్రశ్నించారు.

ఇండియాకు ఆహారధాన్యాల సరఫరా

ప్రెసిడెంట్ జాన్సన్ ఉత్తర్వులవల్ల తాత్కాలికంగా నిలిపివేసినట్టువార్త

న్యూయార్క్, నవంబర్ 21— ప్రెసిడెంట్ జాన్సన్ తాత్కాలిక నిలుపుదల ఉత్తర్వుల పరిణామంగా ఇండియాకు అమెరికా చేసిన ఆహార ధాన్యాల సహాయం నిలిపివేయబడినట్టు "వాషింగ్టన్ పోస్ట్" నేటి సంచికలో పేర్కొన్నది.

20 లక్షల టన్నుల పదార్థాలను వ్యవసాయ విదేశాంగ శాఖలు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ విడుదలచేయగా, వైట్‌హౌస్ దీనిని నిలిపివేసింది.

ఎలాటి నిర్ణయం జరగలేదని చాలా రోజులక్రితమే వైట్‌హౌస్ ఒక ఇండియా అధికారికి తెలియజేసినట్టు ఈ పత్రిక కథనం ప్రకారం తెలుస్తున్నది.

కెనడా, ఆస్ట్రేలియాలనుంచేగాక, పోలియెట్ యూనియన్‌నుంచి కూడా నిలాప్రతిపదికపై ఇండియా సహాయం పొందాలని ప్రెసిడెంట్ జాన్సన్ సూచించినట్టు తెలుస్తున్నది.

విదేశ పెట్టుబడిదారులు, ప్రపంచ బ్యాంకు వట్ల ఇండియా విధానాలను మార్చుకోనాలని కూడా సూచించినట్టు తెలుస్తున్నది.

ఇండియా ఆహార సమస్య వచ్చిన రాజకీయ దృక్పథంతో పరిగణిస్తున్నట్టు వచ్చిన ఆరోపణలు గత శుక్రవారం అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ రస్క్ తిరస్కరించినప్పటికి, ఉత్తర వియత్నాంపై బాంబుల వేయడం ఆపాలని త్రైపాక్షిక సమావేశం తీర్మానించిన తర్వాత వాషింగ్టన్‌లో ఇండియా పట్ల అసంతృప్తి తగ్గిందని కూడా ఈ పత్రిక వెల్లడించింది.

పోచంపాడు ప్రాజెక్టుకు 60 లక్షల రూపాయల అదనపు మంజూరు

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 21— పోచంపాడు ప్రాజెక్టుకు ప్రభుత్వం అదనంగా 60 లక్షల రూపాయల మంజూరు చేసినట్టు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనసభకు ప్రకటించారు. ప్రాజెక్టుకు ఈ సంవత్సరం బడ్జెట్‌లో 160 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

శ్రీ విజయరంగారావు ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి ఈ ప్రకటనచేశారు.

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో నెలకొనివున్న దుర్భిక్ష పరిస్థితులను గురించి రెండు గంటలపాటు వర్షం జరగాలని శ్రీ ఎల్. లక్ష్మణదాసు చేసిన మాదవను ప్రస్తుతం సాధ్యం కాదనే కారణంగా ముఖ్యమంత్రి తిరస్కరించారు.

"రాష్ట్రంలో తిరిగి క్లిష్ట పరిస్థితి తేవద్దు"

30వ తేదీన ప్రదర్శనలు జరపాలన్న ప్రతిపక్షాల నిర్ణయంపై ముఖ్యమంత్రి వ్యాఖ్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 21—

నవంబర్ 30 వ తేదీన ప్రదర్శనలు జరపాలనే నిర్ణయం ద్వారా పరిస్థితులను మరింత క్లిష్టం చేయవద్దని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనమండలిలో ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నంలో అయిదవ ఉక్కుఫ్యాక్టరీ స్థాపనవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనవైఖరిని, కేంద్ర ప్రభుత్వం వైఖల్యం గురించిచర్చించాలని ప్రతిపక్షనాయకుడు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని నేటి సాయంత్రం రాష్ట్ర శాసన మండలి తిరస్కరించింది.

ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళనలో పాల్గొన్నవారిపై జరిగిన పోలీసుల కాల్పులపై న్యాయ విచారణకు ముఖ్యమంత్రి తిరస్కృతికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులంతా వాక్ అవుట్ చేసిన తర్వాత ఈ తీర్మానాన్ని సభ తిరస్కరించింది.

నేడు శాసనమండలిలోని కార్యక్రమం గతవారం దిగువ సభలో జరిగిన విధంగానే జరిగింది.

ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమంలో అనుసరించిన పోలీసులు కాల్పులు జరిపినవారికి బోనస్లు అర్పిస్తూ సంతాప తీర్మానాన్ని ప్రతిపక్షాలు ప్రవేశపెట్టాయి. ప్రభుత్వం తన నిధానం ప్రకారం ఆందోళనలో హింసాత్మక చర్యలను అండిస్తూ ప్రత్యామ్నాయ తీర్మానంగా అసెంబ్లీలో సవరణను ప్రతిపాదించినప్పటికి కూడా జరిగింది.

ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. వి. రామారావు ప్రతిపక్షాల తరపున తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ప్రభుత్వం తరపున శ్రీ కె. రామచంద్రారెడ్డి సవరణను ప్రతిపాదించారు. దిగువసభలో వలె ఇక్కడ కూడా ప్రభుత్వ తీర్మానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

చివరకు ప్రతిపక్ష సభ్యులు వాక్ అవుట్ చేసిన తర్వాత ప్రభుత్వం సవరణతో తీర్మానం ఆమోదింపబడింది. తర్వాత వారు ఉక్కు విమిషంలోనే తిరిగి వచ్చారు.

శ్రీయుతులు టి. ఎస్. రామారావు (జనతా సంఘం) ఎన్. ప్రసాదరావు (అఖిల భారత కమ్యూనిస్టు) వై. వి. కృష్ణారావు (మితవాద కమ్యూనిస్టు) డి. గోవిందరాజులు (సోషలిస్టు) ప్రతిపక్షతీర్మానానికి అనుకూలంగా మాట్లాడారు. కాంగ్రెసు సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి, అప్పిరెడ్డి తదితరులు ప్రభుత్వ తీర్మానానికి అనుకూలంగా మాట్లాడారు.

రెండు తీర్మానాలపై వేరువేరుగా చర్చ జరగాలని శ్రీ రామారావారి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయగా సభాధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య త్రోసిపుచ్చారు.

తర్వాత శ్రీ రామారావారి ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై చర్చ ప్రారంభించారు. తీర్మానానికి అనుకూలంగా ప్రతిపక్ష సభ్యులు, వ్యతిరేకంగా ప్రభుత్వ పక్షశ్రేణులు శాసన సభలో జరిగిన సవరణలోనే ప్రసంగాలు చేశారు.

శ్రీయుతులు రామారావారి, పి. శ్రీరామమూర్తి, ఎన్. సోమయాజులు, వై. వి. కృష్ణారావు, ప్రసాదరావు ప్రభృతులు తీర్మానానికి అనుకూలంగా మాట్లాడగా, కాంగ్రెసు తరపున శ్రీ కె. రామచంద్రారెడ్డి, శ్రీ ఎన్. మాలకొండా రెడ్డి వ్యతిరేకంగా ప్రసంగించారు.

శ్రీ మాలకొండారెడ్డి ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమం సందర్భంలో ముఖ్యమంత్రి వ్యతిరేకంగా జరిగిన ప్రచారాన్ని ప్రస్తావించడానికి ఖండించారు.

శ్రీ సంజీవరెడ్డి ఇటీవల తాను [illegible] చేయడానికి సిద్ధంగా వున్నట్టు చేసిన ప్రకటన విషయాన్ని ప్రస్తావించి, కేంద్ర ప్రభుత్వానికి సవరణలు సమకూరడానికి 30 లేక [illegible] త్వరలైనా పట్టవచ్చునని అన్నారు. [illegible] శ్రీ సంజీవరెడ్డి ప్రకటన పూర్తిగా పరిశీలించి వున్నదని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి జవాబు

పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలనే వాదనను ముఖ్యమంత్రి ఖండించారు.

నవంబర్ 30 వ తేదీన ప్రదర్శనలు జరపాలనే నిర్ణయంద్వారా పరిస్థితులను క్లిష్టం సంక్లిష్టం చేయవద్దని ఆయన ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు.

తన పరిస్థితి ఇబ్బందిగా వున్నదని అంగీకరిస్తూ "ఒక వైపున తాను బాధ్యతగల కారిగా ఉక్కుఫ్యాక్టరీ ఆందోళనవల్ల [illegible] జరగకుండా చూసించాలని నా స్నేహితులు [illegible] ప్రచారం చేస్తున్నారని మరొక [illegible] ప్రతిపక్షాల ఆందోళనను అణచి వేస్తున్నారని ఆరోపిస్తున్నారని అన్నారు.

శాంతిభద్రతల నిర్వహణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, హింసాత్మక చర్యలు జరగకుండా తగిన చర్యలు గైకొనాలని [illegible] చెప్పారు.

అందోళనను ఎవరో ప్రోత్సహిస్తున్నారనడం సరికాదని అయితే [illegible] రించారు.

న్యాయమైన ఈకోర్కెలు హింసాత్మక చర్యల ద్వారా ఎక్కువవుతాయి, సమస్య జటిలమవుతుందని అయన చెప్పారు.

పోలీసు కాల్పులలో మొత్తం 24 మంది చనిపోయారని, ఒక [illegible] డి. ఎస్. పి. సబ్ ఇన్‌స్పెక్టర్‌తో సహా 238 మంది పోలీసు అధికారులు గాయపడ్డారని ముఖ్యమంత్రి వెల్లడించారు.

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ విశాఖలో నెలకొల్పబడగలదని ముఖ్యమంత్రి తన [illegible] పాన్ని పునరుద్ఘాటించారు. న్యాయమైన ఈ కోర్కెను కేంద్రం ఎన్నటికి తిరస్కరించజాలదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి సమాధానం తర్వాత, ప్రతిపక్ష నాయకులు, న్యాయవిచారణ జరపాలనే తమ న్యాయమైన కోర్కెను ముఖ్యమంత్రి అంగీకరించవలసిన తాము వాకౌట్ చేస్తున్నామని, మిగిలిన చర్చలలో పాల్గొనబోమని చెప్పారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం గడువు

మరి మూడేళ్లపాటు విస్తరణకు లోకసభలో హోమ్ మంత్రి శ్రీ చవాన్ ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబర్ 21—

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం గడువును వచ్చే జనవరి ఒకటవ తేదీ నుంచి మరి మూడేళ్ళపాటు విస్తరింప చేయాలని కొత్త హోం మంత్రి శ్రీ చవాన్ నేడు లోకసభను కోరారు.

ఇలా గడువు విస్తరణకు పార్లమెంటు అంగీకరిస్తే ఇది ఏడవసారి చట్టాన్ని విస్తరించినట్టు కాగలదు.

ఈ చట్టాన్ని అమలుపరించి దేశభద్రతకు భంగకరంగా ఏ వ్యక్తి అయినా వ్యవహరించే అవకాశమున్నట్టు కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్రప్రభుత్వంగాని భావిస్తే ఆ వ్యక్తిని నిర్బంధంలోకి తీసుకొనవచ్చు.

ఇది మామూలు చట్టమేనని శ్రీ చవాన్ అభివర్ణిస్తూ ఈ చట్టాన్ని ప్రభుత్వం ఎలా వినియోగిస్తున్నదో పార్లమెంటు పరిశీలించడానికి అవకాశమివ్వాలన్న దృష్టితోనే దానిని శాశ్వతశాసనాల పుస్తకాలలోచేర్చలేదన్నారు.

ఇది మామూలు శాసనమన్న వాదాన్ని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎం. ఎస్ అనే సవాల్‌చేయగా చవాన్ సమాధానమిస్తూ ఈ చట్టానికి, దేశరక్షణచట్టంలాంటి అత్యవసర శాసనాలకు తేడా వున్నదని వివరించడానికే తానిలా చెప్పానన్నారు.

ఈ చట్టం గడువు విస్తరణ ప్రతిపాదనను వ్యతిరేకించారు.

స్వతంత్ర పక్షం ఉప నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసాని మాట్లాడుతూ ఒక ప్రత్యేక పరిస్థితిని ఎదుర్కొనడంకై అత్యవసర దర్యాప్తుగా వగైరా ఈ శాసనాన్ని తీసుకువచ్చారని. మామూలు పరిస్థితులలో ఉపయోగించడానికి ఇంతకంటే తగినశాసనం తీసుకురాగలమని అప్పట్లో హామీ యిచ్చారని అన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈ చర్య అత్యవసరమన్న చవాన్ వాదాన్ని ఆయన సవాల్ చేస్తూ కమ్యూనిస్టు దేశాలను మినహాయిస్తే మిగతా దేశాలలో ఒక్క ఇండియాలో మాత్రమే ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్టు అమలులో వుందన్నారు.

కమ్యూనిస్టు పక్షం తరపున శ్రీ ఇంద్రజిత్ గుప్త మాట్లాడుతూ ఈ చట్టాన్ని 1966 లోగా ఉపసంహరించగలమని 1963లో అప్పటి హోంమంత్రి శ్రీ నందా చెప్పారన్నారు.

హోంమంత్రి శ్రీ చవాన్ ప్రసంగిస్తూ యుద్ధ వ్యూహానికి ముఖ్యమైన ప్రాంతాలలో తప్ప ఇతరచోట్ల దేశ రక్షణ నిబంధనలను వర్తింప చేయబోమని ప్రభుత్వం హామీ యిచ్చినందున ఈ చట్టాన్ని విస్తరించవలసి వస్తున్నదన్నారు.

నేడు దేశంలో వాతావరణం దౌర్జన్యపూరితంగా వున్నదని ఆయన అన్నారు.

ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు పంపాలని ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎన్. ఎం. బెనర్జీ, కాంగ్రెసు సభ్యుడు శ్రీ విశ్వనాథపాండేలు సూచించారు.

గుంటూరులో మరి ఇద్దరు విద్యార్థుల అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 21 — గుంటూరు పట్టణంలో గత నెల 31వ తేదీన జరిగిన అల్లరి సంఘటనలకు పురస్కరించుకొని నేడు పోలీసులు ఇద్దరు విద్యార్థులను అరెస్టు చేశారు.

నేడు అరెస్టయిన వారిలో టి. పట్టాభి, కె. రామచంద్రరావు అనే ఇద్దరు విద్యార్థులు నేషనల్ లా కాలేజీ కంటెంపెరరీ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ శ్రీ వందనం కలరు.

లోగడ ఏడుగురు విద్యార్థులను అరెస్టు చేసిన సంగతి "ఆంధ్రజ్యోతి" పాఠకులకు విదితమే.

ఇంకా కొన్ని అరెస్టులు జరగగలవని వదంతులు వున్నవి. పట్టణంలో నేడు తిరిగి కొంత అలజడి ఏర్పడింది.

గోవధను నిషేధించాలని కోరుతూ నవంబర్ 20 వ తేదీన మొత్తం తెలంగాణా దాదాపు అయిదువేలమంది విరాహారదీక్ష జరిపినట్టు తిరుపేంద్రం వార.

సింధీభాషకు అధికార ప్రతిపత్తి

న్యూఢిల్లీ, నవంబర్ 21 — సింధీ భాషకు రాజ్యాంగం ఎనిమిదవ షెడ్యూలులో చేర్చాలన్న ప్రభుత్వం నిర్ణయానికి లోక్‌సభ అధికార బిల్లు నేడు రాజ్యసభలో ప్రవేశపెట్టబడింది.

హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ బిల్లును ప్రతిపాదించారు.

లోకు వర్తకులకు తిండిగింజల వ్యాపారం

చౌకధరకు వారు సరకు విక్రయించే పక్షంలో అప్పగించడానికి ప్రభుత్వం సుముఖత

రాష్ట్ర ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 21—

లోకు వర్తకులు, వర్తకుల సిండికేట్ నియ్యం తక్కువ రేటుకు అమ్మడానికి సిద్ధపడే పక్షంలో ప్రభుత్వం వారికి ఈ వ్యాపారాన్ని అప్పగించే విషయం పరిశీలించడంలో ఎవరికి తీసిపోదని ఆర్థిక మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు శాసనసభలో ప్రకటించారు.

అయితే వారి ప్రతిపాదనలు ఏమిటో తనకు తెలియవని. అదంతా ఉత్పత్తి చర్యలుగానే వుండిపోయాయని కూడా ఆయన తెలియజేశారు.

1966-67 సంవత్సరపు ఇర్పు అదనపు అంచనాలు, 1961-62, 1963-64 సంవత్సరాల ఇర్పులపై అదనపు పద్దులపై జరిగిన చర్చకు మంత్రి సమాధాన మిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు.

సభ వారు పద్దులను నోటు ఓటుతోనే ఆమోదించారు. చర్చలలో సభ్యుల ఆహార, వాణిజ్య సంస్థను ఘాటుగా విమర్శించారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఆహార వాణిజ్యసంస్థను సమర్థిస్తూ, ఈ సంస్థ లాభాలను ఆశించే సంస్థ కాదని. అది ప్రజాసేవ చేస్తున్నదనే విషయం వాస్తవమని అన్నారు.

చర్చలలో పాల్గొన్న ఒకే ఒక ప్రతిపక్ష సభ్యుడు శ్రీ ఒవైసీ చేసిన విమర్శకు సమాధాన మిస్తూ, అది "ఎన్నికల ఉపన్యాస" మన్నారు.

కోళ్ళ పెంపకం క్షేత్రాలు, కోళ్ళకు ఆహారాన్ని తయారు చేసే పరిశ్రమల వంటి శీఘ్రవృద్ధికర పథకాలను అన్నింటిని నగరం శివార్లలోనే ఏర్పాటు చేశారని శ్రీ జి. వి. వెంకన్న చేసిన అభియోగానికి మంత్రి సమాధానమిస్తూ, ఇది నిరాధారమైన విమర్శలని అన్నారు.

పాతనగరం అభివృద్ధికి ప్రభుత్వం ఎంత శ్రద్ధవహిస్తున్నదో శ్రీ చెన్నారెడ్డి వివరించారు.

సిమెంట్ ఫ్యాక్టరీల ఏర్పాటు

రాష్ట్రంలో వచ్చే సంవత్సరం చివరకు దాదాపు అయిదు సిమెంట్ ఫ్యాక్టరీలు ఏర్పాటు కావచ్చునని ఆయన వెల్లడించారు.

శ్రీ ఒవైసీ విమర్శ

అంతకు ముందు ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఒవైసీ చర్చలలో పాల్గొంటూ నగరంలోని రిక్షా డ్రైవర్ల విషయాన్ని ప్రస్తావించారు. అక్కడ ఎక్కువ లిఫ్టు ఇరిగేషన్ పథకాలను ప్రవేశపెట్టాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ పథకాల అమలును అలస్యం చేయకూడదని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ చన్నారెడ్డి ప్రసంగిస్తూ పులివెందుల తాలూకాలో రెండు చెరువుల మరమ్మతును ఎప్పటో అమోదించినా ఇంతవరకు అమలుజరగ లేదన్నారు.

తాలూకాలో కావలసిన ఎరువులలో మూడవవంతు మాత్రమే సరఫరా జరిగినట్టు ఆయన అన్నారు.

శ్రీ అంతోని రెడ్డి ప్రసంగిస్తూ ఎస్. జి. పోలీసు ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలని సూచించారు. జిల్లా, సమితి స్థాయిలలో విద్యా సంఘాలను ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

శ్రీ గణపా రామస్వామి రెడ్డి గ్రామీణ ప్రాంతాలలో రక్షిత నీటి సరఫరా పథకాలకు ప్రవేశపెట్టాలని సూచించారు.

శ్రీ. ఎస్. వి. హెచ్. అప్పల నాయుడు పంచాయతీ రాజ్‌లో పనులుజాప్యంగా జరుగుతున్నవని అన్నారు.

శ్రీ శరణు రామస్వామి మాట్లాడుతూ ముదుగు పాడుదల, నీటి సరఫరాలలో లోటుల వల్ల ప్రజలు విపరీతంగా నష్టపోతున్నారని అన్నారు.

శ్రీ జి. వి. వెంకన్న తమ ప్రసంగంలో కరువు కొరత వల్ల గుంటకలు కాస్త విస్తీర్ణం అగిపోయిందని, 20 వేల రూపాయలు ఖర్చుపెట్టి వుంటే దాదాపు పది ఎకరాల భూమి సాగులోకి వచ్చేదని తెలియజేశారు.

ఆహార వాణిజ్య సంస్థను తీవ్రంగా విమర్శిస్తూ శ్రీ వెంకన్న దానిని "బ్లాక్ మార్కెట్ దారు"గా వర్ణించారు.

విజయవాడ, కాకినాడ, తాడేపల్లిగూడెంలలో అక్కడక్కడ క్వింటాల్ 63-68 రూపాయల మధ్య అమ్ముతుండగా, ఆహార వాణిజ్య సంస్థవారు గుంటకల్లులో 20రూపాయలు ఎక్కువగా ఎందుకు అమ్మవలసి వచ్చిందన ఆయన ప్రశ్నించారు.

ఆహార వాణిజ్య సంస్థను రద్దు చేసి, దాన్యం వర్తకాన్ని, వర్తకుల సిండికేట్లకు అప్పగించాలని, వారు చౌకగా నియ్యంఅమ్మడానికి సిద్ధంగావున్నారని ఆయన చెప్పారు.

పెద్దచోట్ల పశు ప్రదర్శనలు

గోసంవర్ధక వారోత్సవం సందర్భంగా పాల పోటీలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుగోవుల, నవంబరు 22 — ఇక్కడకు 12 మైళ్ళదూరాన గల గన్నవరం మండలం పెంట్రోలులో మొన్న ఆంధ్రప్రదేశ్ పశుసంగణాభివృద్ధి శాఖ ఆధ్వర్యాన గోసంవర్ధక వారోత్సవం సందర్భంగా పాల పోటీలు పశు ప్రదర్శనలు జరిగాయి. సర్పంచ్ శ్రీ గుంటిక పుల్లారెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. గోపూజ, దంపతి పూజ పాలు సాయంత్రం జరిగిన సభలో శ్రీ వి. నారాయణ, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీ కె. నారాయణరావు, శ్రీ పాపయ్యశాస్త్రి ప్రసంగించారు. శ్రీ తియ్యగూర పెద్దకాపు రెడ్డి పశువైద్యశిబిరం జయప్రదమైనందుకు హర్షం వెలిబుచ్చారు.

పాల పోటీలు: అందులో ప్రథమ బహుమతి శ్రీమతి బొమ్మారెడ్డి భాగ్యమ్మ అవుకు. పూటకు 6.5 పౌండులు, ద్వితీయ బహుమతి శ్రీ వింతా అదినారాయణరెడ్డి ఆవుకు (పూటకు 3.7 పౌ.), తృతీయ బహుమతి శ్రీ కె. వెంకటరెడ్డి అవుకు లభించింది.

గేదెలలో ప్రథమ బహుమతి శ్రీ వజ్రాల బసిరెడ్డి, (పూటకు 11.75పౌండులు), ద్వితీయ బహుమతి శ్రీ కె. వి. కృష్ణయ్య (11.25) తృతీయ బహుమతి శ్రీ కె. సుబ్బారావు (10.75) గేదెలకు లభించాయి. గేదెలలో ప్రత్యేక బహుమతులు శ్రీయుతులు వి. ఆదినారాయణరెడ్డి, కె. లక్ష్మారెడ్డి, వి. సిరారెడ్డి, వి. రామలింగారెడ్డి గేదెలకు లభించాయి.

దూడలలో ప్రథమ బహుమతి శ్రీ వజ్రాల బసిరెడ్డి, (పూటకు 11.75పౌండులు), ద్వితీయ బహుమతి శ్రీ కె. వి. కృష్ణయ్య (11.25) తృతీయ బహుమతి శ్రీ కె. సుబ్బారావు (10.75) గేదెలకు లభించాయి. గేదెలలో ప్రత్యేక బహుమతులు శ్రీయుతులు వి. వెంకట్రామయ్య, వి. శ్రీనివాసరెడ్డి, వి. భాగ్యమ్మ దూడలకు లభించాయి.

స్థానిక పశుగణాభివృద్ధి కేంద్రం అసిస్టెంట్ శ్రీ కె. వి. పిచ్చయ్య వందనసమర్పణం చేశారు.

మధిర

మధిర, నవంబరు 22— ఖమ్మం జిల్లా మధిర తాలూకా గోసంవర్ధన సప్తాహోత్సవాలు మధిర కేంద్రాలయంలో ఇటీవల ప్రారంభమైనవి. కార్యక్రమానికి శ్రీయుతులు, వి. కోటేశ్వరరావు, లోకా సత్యనారాయణ గుప్త, అవధానుల సీతారామశాస్త్రి, వేమిరెడ్డి ప్రతాపరెడ్డి అధ్యక్షత వహించారు. రైతు సంఘం ప్రెసిడెంటు శ్రీ పెనుమల్లి వెంకటేశ్వరరావు చొరవ అధ్యక్షతన ఉత్తమ పశువులకు బహుమతులు విరాళాలు వారు.

శ్రీ కందుల్ల వెంకయ్య గోవులు ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి శ్రీ లేళ్ళ రామయ్య గోవులు లభించినవి.

గండిగుంట

ఉయ్యూరు, నవంబరు 22 — మొన్న కృష్ణాజిల్లా గడి గుంటలో గోసంవర్ధన వారోత్సవం సందర్భంగా పశు ప్రదర్శనం, పాల పోటీలు కంకిపాడు ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్రం లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుగ్రహాలతో జరిగినవి. డాక్టరు జి. పాపయ్యశాస్త్రి ప్రతిష్ఠాపన చేశారు. శ్రీ పొట్టూరి చిన కోటయ్య దంపతులు గోపూజ జరిపారు. ఐదు పిల్లలకు పాలు పట్టారు. గోపుల ఊరేగింపు జరిగింది.

సమీప గ్రామాల పశువుల పోటీలలో పాల్గొన్నాయి. న్యాయనిర్ణేతలుగా డాక్టర్లు జి. పాపయ్య, నాగేంద్రమూర్తి, బి. పాపయ్యరెడ్డి, రామకృష్ణ వ్యవహరించారు.

సాయంత్రం బహుమతి ప్రదానోత్సవం సభకు సర్పంచ్ శ్రీ యలమంచిలి రామకోటయ్య అధ్యక్షత వహించారు. పాలపోటీలలో గండిగుంటకు చెందిన వల్లభనేని రామచంద్రరావు గేదె 13.150 కిలోల పాలు ఇచ్చి ప్రథమ బహుమతి పొందినది.

ఈ ప్రదర్శనంలో పాల్గొని ప్రథమ బహుమతి పొందిన ఉత్తమమైన మిశ్రమజాతి గేదె యాజమానికి స్థానిక ప్రముఖులు శ్రీ రామరావు మన్నె ప్రత్యేక బహుమతిని ప్రదానం చేశారు.

బహుమతి ప్రదానం జిల్లా వెటరినరీ అధికారి డాక్టరు నారాయణరావు జరిపారు.

సభలో శ్రీ జి. పాపయ్య, శ్రీ సూర్యనారాయణ మొదలయిన డాక్టర్లు పశుపోషణ, దాని ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు. పశుప్రదర్శనను పశువుల వెటర్నరీ లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టరు పర్యవేక్షించారు. శ్రీ పి. సంప్రసాదరెడ్డి వందన సమర్పణంతో సభ ముగిసినది. గ్రామతి వి సృత పశుగణాభివృద్ధి పథకం ప్రచార విభాగం వారు ఫిల్మ్‌లను ప్రదర్శించారు.

కవుతరం

కవుతరం, నవంబరు 22— గుడ్లవల్లేరు పశుగణాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యాన ఇక్కడ మొన్న గోసంవర్ధన వారోత్సవం జరిగినది. శ్రీ వడ్లమూడి వీరభద్రుడు దంపతులు గోపూజ జరిపారు. గోపుల ఊరేగింపు, పశుప్రదర్శనం, పాల పోటీలు జరిగాయి. సర్పంచ్ శ్రీ పి. పాపారావు, సుబ్బారావు పిల్లలకు పాలు పట్టారు. సభకు శ్రీ రి. త్రిపురసుందరి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి. కోటిరామయ్య, జి. వి. జి. కృష్ణమూర్తి, డాక్టరు ఎస్. వెంకటేశ్వరరావు ఉపన్యసించారు. పాల పోటీలు, ప్రదర్శనలో నెగ్గినవారికి యజమానులకు శ్రీ జె. రామచంద్రరావు బహుమతులు ఇచ్చారు. లైవ్‌స్టాక్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. రంగారావు వందన సమర్పణం కావించారు.

ఖమ్మం

ఖమ్మం, నవంబరు 22— గోసంవర్ధన వారోత్సవాల సందర్భంలో ఇటీవల ఖమ్మం మర్చంట్స్ అసోసియేషన్ హాలువద్ద శ్రీ కె. చంద్రశేఖరగుప్త గోపూజ చేశారు. ఈ పూజకు పెక్కుమంది హాజరయ్యారు. నాలుగువందల మంది పిల్లలకు పాలను పంచారు. ఈ సందర్భంలో మర్చంట్స్ హాలువద్ద గోసంవర్ధన వారోత్సవాన్ని ప్రారంభిస్తూ సభ జరిగింది. ఈ ఉత్సవానికి అధ్యక్షులింగంగుప్త అధ్యక్షత వహించారు. పశుసంవర్ధనను అభివృద్ధి చేయడానికై నడిచిన పోషణ చేయవలసిన అవసరాన్ని గురించి శ్రీ గుప్త వివరించారు. శ్రీయుతులు కె. హనుమంతరావు జి. కేశవరావు, కె. చంద్రశేఖరగుప్త, పి. వెంకటేశ్వరరావులు ఈ సందర్భంలో ప్రసంగించారు.

జిల్లా పౌరసంబంధాల శాఖవారు చిత్రప్రదర్శన ఏర్పాటుచేశారు.

డాక్టరు కె. పురుషోత్తమరెడ్డి వందన సమర్పణ గావించారు.

ఖమ్మం జిల్లాలో వ్యవసాయాభివృద్ధి

వివిధ బ్యాంకులకు ఏడు లక్షల రూపాయలు గ్రాంటు కేటాయింపు

ఖమ్మం, నవంబరు 22— ఖమ్మం జిల్లాలో వ్యవసాయాభివృద్ధికి 1966-67 సంవత్సరానికి ప్రభుత్వం 7 లక్షల 15 వేల రూపాయల మంజూరు చేసింది.

పైడి చిలకల మొదలగువారి పర్యాలనకు మందుకొనే సమర్థత రైతులకు ఋణ రూపంలో 50 వేల రూపాయలు కంబోస్టు ఎరువుల తయారుకు వడివేలు పేదలకు పిత్తనాల పంపిణీకి 1.10 వేల రూపాయలు. ఇ. జస్టు, ఎల్ కె కిరణ్ మోటార్లు కొనుగోలుచేయడానికి అనుమతి ఏజన్సీ ప్రాంతాలు. నాన్ ట్రైబల్ బ్లాకుల ప్రాంతాలలో వ్యవసాయదారులకు 107 రూపాయలను, ఏడు ఏజన్సీ ట్రైబల్ బ్లాకు ప్రాంతాలలోనివారికి 63 వేలు, ఎరువుల వాడకం అభివృద్ధి పథకం క్రింద ఋణాలకు మూడు లక్షల రూపాయలు, మూడు ట్రాక్టర్లు కొనుగోలుకు ఋణంగా 45 వేల రూపాయలు వివిధ పద్దుల క్రింద మంజూరు చేశారు.

జిల్లా పరిషత్తు ప్రథమస్థాయిలో సంఘం లెక్కలు శ్రీ పి. వి. కృష్ణన్ అధ్యక్షతన ఇటీవల సమావేశమై పై గ్రామాలు నుంచి తగిన మొత్తాలను జిల్లాలోని జిల్లాలకు చేశాయించారు.

కొత్తగూడెం నేహూ జయంతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22— రవీంద్ర బాలానందపథ పురవాసులు గత ఆదివారం సాయంత్రం మంకీపేట కాలనీలో నెహూ జయంతి ఉత్సవం జరిపారు.

మునిసిపల్ శాఖామంత్రి శ్రీ కె. చక్రపాణినాయుడు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జి. రామకృష్ణ పథికులకు స్వాగతం చెప్పారు.

బాలలు నెహూ వంటి మహనీయుల ఆదర్శాలను పాటించి ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని వక్తలు ఉద్బోధించారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. సుబ్బారావు, సంఘం కార్యకలాపాలను వివరిస్తూ బాలలకోసం వికాసానికి అన్ని విధాలా కృషి చేయడమే సంఘం లక్ష్యమని తెలియజేశారు.

డాక్టర్ ఎమ్. వి. ఎస్. శర్మ, సి. ధర్మారావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ టి. వెంకటాచలపతి విందు ఏర్పాటు చేశారు.

మల్కాపేటలో నెహూ జయంతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22— రవీంద్ర బాలానందపథ పురవాసులు గత ఆదివారం సాయంత్రం మల్కాపేట కాలనీలో నెహూ జయంతి ఉత్సవం జరిపారు.

మునిసిపల్ శాఖామంత్రి శ్రీ కె. చక్రపాణినాయుడు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జి. రామకృష్ణ పథికులకు స్వాగతం చెప్పారు.

బాలలు నెహూ వంటి మహనీయుల ఆదర్శాలను పాటించి ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని వక్తలు ఉద్బోధించారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. సుబ్బారావు, సంఘం కార్యకలాపాలను వివరిస్తూ బాలలకోసం వికాసానికి అన్ని విధాలా కృషి చేయడమే సంఘం లక్ష్యమని తెలియజేశారు.

డాక్టర్ ఎమ్. వి. ఎస్. శర్మ, సి. ధర్మారావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ టి. వెంకటాచలపతి విందు ఏర్పాటు చేశారు.

నంద్యాల ముసిపర పిల్లలు

సంఘం కార్యవర్గం ఎన్నిక

నంద్యాల, నవంబర్ 22. ఇటీవల స్థానిక మునిసిపల్ మిడిల్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు: అధ్యక్షులు: శ్రీ ఎం. అప్పలస్వామి, కార్యదర్శి: శ్రీ ఇ. వెంకటేశ్వర్లు, కోశాధికారి: శ్రీ మహమ్మద్ హుస్సేన్.

శాస్త్రీయ సంగీతంలో అమెరికన్‌యువకుని సాధన

మైసూరు విశ్వవిద్యాలయంలో జాన్ హిగ్గిన్స్‌చే కచేరి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

మైసూరు, నవంబరు 22— అమెరికాకు చెందిన 27 ఏళ్ళ యువకుడు జాన్ హిగ్గిన్స్ ఇటీవల ఇక్కడి మైసూరు యూనివర్సిటీ సెనెటరీ హాలులో కర్ణాటక సంగీత కచేరీ చేశారు.

మైసూరు విశ్వవిద్యాలయం, యు. జి. సి. వారి సంయుక్త దూరదర్శన్ ఈ కచేరిని జరిగినది. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శ్రీ కె. ఆర్. రామచంద్రప్పగారు హిగ్గిన్స్ గానకళా నైపుణ్యాన్ని ప్రశంసించారు.

మైసూరు విశ్వవిద్యాలయం తెలుగు ప్రొఫెసరు శ్రీ కె. సుబ్బారావు శ్రీ హిగ్గిన్స్ తెలుగు ఉచ్చారణను కొనియాడారు. వైస్ ఛాన్సలర్ వర్సిటీ సెనెట్ రిజిస్ట్రార్ అధికారులు శ్రీ హిగ్గిన్స్‌ను ఇ. వైట్ "ఇద్వాన్ హిగ్గిన్స్" అనిపిలవ నన్నారు.

ఎడ్వాన్ హిగ్గిన్స్ పుట్‌బ్రైట్ స్కాలర్‌గా మన దేశంలో సంగీతంలో డాక్టరేటుకు పరిశోధన చేస్తున్నారు. వ గీతలో ఎం. ఎ., డిగ్రీ పొందారు.

విద్వాన్ హిగ్గిన్స్ మన వాగ్గేయ విద్వాంసులైన పంచరత్నాలను, లాల్గుడి జయరామన్, మెండోలిన్ శ్రీనివాస్, ఎం. ఎస్. సుబ్బలక్ష్మి, మధురై మణి అయ్యర్, ఎం. డి. రామనాథన్, ఎం. ఎల్. వసంతకుమారి, ఎం. బాలమురళీకృష్ణ, మధురై సోదరులు, ఎం. ఎస్. సుబ్బలక్ష్మి

క్రీడాభిరామం

దులీప్ క్రికెట్ ట్రోఫీ సౌత్‌జోన్ కైవసం

బొంబాయి, నవంబర్ 22— ప్రతిష్ఠాత్మకమైన దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ మ్యాచ్‌లో సౌత్‌జోన్, వెస్టుజోన్‌ను ఓడించి దులీప్‌ట్రోఫీని తిరిగి గెలుచుకొన్నది.

మొదటి ఇన్నింగ్సు ఆధిక్యంవల్ల ఈ విజయం సౌత్‌జోన్ జట్టుకు సునాయాసంగా లభించింది.

సౌత్‌జోన్ జట్టు అతి ప్రతిభావంతంగా ఆడి, వెస్టుజోన్‌పై మొదటి ఇన్నింగ్స్‌లో 402 పరుగులతో అవుట్ చేసినంతసేపు నాలుగు రోజులపాటు జరిగిన ఫైనల్స్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యం సౌత్‌జోన్‌కు దక్కింది.

సౌత్‌జోన్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో 138 పరుగులను పాలించిన తరువాత ఇన్నింగ్సు డిక్లేర్ చేసింది.

దులీప్ ట్రోఫీని మొదట నాలుగు సంవత్సరాలు వెస్టుజోన్ గెలుచుకున్నది. సౌత్‌జోన్ కన్నా ఆధిక్యాన్ని పాలించాలంటే మొత్తం 144 పరుగులను వెస్టుజోన్ చేయవలసివున్నది. అంతుచేత వెస్టుజోన్ జట్టు విజయంకోసం తీవ్రంగా పోరాడింది. కాని ఫలితం లేకపోయింది. సౌత్‌జోన్ జట్టు క్రీడాలాఘవముతో వెస్టుజోన్ ప్రయత్నం విఫలయత్నమయింది.

స్కోరు వివరం

సౌత్ జోన్ (మొదటి ఇన్నింగ్స్) 470, వెస్ట్ జోన్ (మొదటి ఇన్నింగ్స్) 402
సౌత్ జోన్ (రెండవ ఇన్నింగ్స్):- బి. కె. అండర్సన్ 8, ఆర్.ఎ. అలీ 24, కె. ఆర్. రంగనాథన్ 22, ఎ. కె. బెలియప్ప 46 వి. సుబ్రమణియం నాటౌట్ 28, మిస్కెటింగ్ 9, ఎక్స్‌ట్రా 1, మొత్తం (5 వికెట్లకు డిక్లేర్డ్) 138.
వికెట్ల పతనం:- 1-18, 2-95, 3-77, 4-117, 5-138.
బౌలింగ్:— దేశాయ్ 7-1-28-1; మోహోల్ 7-3-12-1, వాడేకర్ 4-1-14-0, పెస్టాంజీ 4-0-21-0; జోషీ 21-1-7-17-2; హుర్తి 4-0-30-0, నవ్‌కర్ణి 7-2-17-1.
వెస్ట్‌జోన్ (రెండవ ఇన్నింగ్స్):- డి. ఎన్. వర్ దేశాయ్ నాటౌట్ 21; ఎస్. ఎం. ఇంజినీర్ 6, ఎ. ఎల్. వాడేకర్ ఎక్స్‌ట్రాలు 46; మొత్తం వికెట్ నష్టానికి 68
వికెట్లపతనం:- 1-10 బౌలింగ్:- నాటోడీ 5-2-4-0, సుబ్రమణియం 7-0-32-1; మిస్కెటింగ్ 4-1-10-0; బెలియప్ప 2-1-1-0; రంగనాథన్ 2-1-3-0; జయవింత 1-0-3-0.

వెస్ట్ ఇండీస్‌పై మొదటి క్రికెట్ టెస్టుకు ఇండియా జట్టు

కెప్టెన్‌గా నటోడీ ఎన్నిక

బొంబాయి, నవంబర్ 22— డిసెంబరు 13వ తేదీన ఇక్కడ ప్రారంభం కానున్న మొదటి క్రికెట్ టెస్టు మ్యాచ్‌లో వెస్ట్ ఇండీస్ జట్టుపై పాల్గొనే ఇండియా జట్టుకు ఈ కింది క్రీడాకారులను ఎన్నిక చేశారు.

ఇండియా జట్టుకు: నటోడీ నవాబ్ నాయకత్వం వహిస్తారు.

నటోడీ నవాబ్ (కెప్టెన్). పి.జి. జోషీ (వికెట్ కీపర్), బి. కె. అండర్సన్ (వికెట్ కీపర్), డి. ఎన్. వర్ దేశాయ్, అబ్బాస్ అలీ బేగ్, ఎల్. వాడేకర్, ఎమ్. ఎల్. జయసింహ, ఎస్. ఎ. సూర్తి, ఆర్. జి. నడ్కర్ణి, వెంకట్రామన్, వి.ఎస్. చంద్రశేఖర్, అబ్బాస్ అలీ, ఆర్. ఎఫ్. సూర్తి, రమాకాంత్ విఠల్ సుబ్రమణియం, ఎస్. ఎం. ఇంజినీర్.

రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు

రంజీట్రోఫీ చాంపియన్స్ బొంబాయి జట్టుపై పాల్గొనే రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు కూడా కెప్టెన్‌గా నటోడీ నవాబ్‌ను ఎన్నిక చేయడం జరిగింది.

తక్కిన క్రీడాకారుల వివరాలు:- నటోడీ నవాబ్ (కెప్టెన్) బి. కె. అండర్సన్ (వికెట్ కీపర్), అంబర్‌రాయ్, ఏ.ఏ. బేగ్, పి.జి. జోషీ, ఎం.ఎల్. జయసింహ, వి. సుబ్రమణియం, కె. ఎన్. ఇంగ్లిష్, వి. రమేష్ సత్వాన్, ఎస్. గుహ, వి. రంజేర్, వి. ఎస్. చంద్రశేఖర్, ఇ. ఏ. ఎస్ ప్రసన్న, ఎస్. వెంకట్రాఘవన్.

వెస్ట్ ఇండీస్‌పై పాల్గొనే ప్రధాని జట్టు

పి.జి. జోషీ (కెప్టెన్), ఏ.ఏ. బేగ్, హనుమంతసింగ్, కె. ఎన్. ఇంగ్లిష్, సి.డి. గోపినాథ్, వి. సుబ్రమణ్యం, ఆర్. పణ్డోవ్, ఆకాష్‌లాల్, వి.వి

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Ra

గ.లాం అహ్మద్ క్రికెట్ ట్రోఫీ

తిరిగి హైదరాబాదుకు లభ్యం

హైదరాబాద్, నవంబరు 22— మైసూరు స్కూల్స్‌పై గెలుపొంది హైదరాబాదు జట్టు గులాం అహ్మద్ ట్రోఫీని తిరిగి కైవసం చేసుకున్నది.

పరేడ్ మైదానంలో నిన్న జరిగిన సౌత్‌జోన్ స్కూల్స్ క్రికెట్ ఫైనల్ అయిదు రోజుల పోటీలో మైసూరు జట్టు ఇన్నింగ్స్ 108 పరుగుల తేడాతో ఓడిపోయింది.

హైదరాబాదు జట్టు మొదటి ఇన్నింగ్స్‌పై ఎనిమిది వికెట్ల నష్టానికి 503 పరుగులతో డిక్లేర్ చేసింది మైసూరు 269 పరుగులను మాత్రమే స్కోరు చేయగలిగింది.

కూచ్‌బీహార్ ట్రోఫీలో పాల్గొనే సౌత్‌జోన్ స్కూల్స్ జట్టు

హైదరాబాద్, నవంబరు 22— కూచ్‌బీహారు ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటులో పాల్గొనే సౌత్‌జోన్ స్కూల్స్ క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా వికెట్‌కీపర్, బ్యాట్స్‌మన్ ఎ.ఎ.ఎస్ అసీఫ్ ఎన్నికైనారు. మైసూరుకు చెందిన కిరణ్‌జీ బజ్జాను వైస్ కెప్టెన్.

సౌత్ జోన్ జట్టును ఎన్నికచేసే కమిటీ నిన్న సాయంత్రం పరేడ్ మైదానంలో సమావేశమైన సందర్భ శ్రీ పట్టాభిరామన్ 14 మంది క్రీడాకారుల పేర్లను ప్రకటించాడు.

జట్టు: ఎ. ఎ. ఎస్. అసీఫ్, ఎస్. ఎమ్. హెచ్. కిరణ్‌జీ, రషీద్ మీర్జా, ఇందర్‌రాజ్, జబ్బార్, షబీర్, మెహెర్ అలీ (హైదరాబాదు) చంద్రప్రకాశ్, రాఘవాచార్ (మైసూరు) విక్టర్ ఫెర్నాండెస్, ఎ. కె. సుబ్రమణియం (మద్రాసు), మొహమ్మద్ ఇబ్రహీం, కె.జి కె సుహేంద్ర, చందర్ మోహన్ (కేరళ)

హైదరాబాద్ జట్టుకు రామచంద్రరావు ట్రోఫీ

హైదరాబాద్, నవంబర్ 22— మద్రాసు, హైదరాబాద్ జట్టులమధ్య నిన్న ఇక్కడ జరిగిన రామచంద్రరావు ట్రోఫీ క్రికెట్ మ్యాచ్ అయిదురోజుల పోటీలో హైదరాబాద్ గెలుపొందింది.

ఈ విజయంతో రామచంద్రరావు ట్రోఫీ తిరిగి హైదరాబాదు కేంద్రమైంది.

* * *

కిక్కిరిసిన రైల్వే రిక్రియేషన్ గ్రౌండ్సులో మొన్న హైదరాబాదు, మద్రాసు జట్టులమధ్య జరిగిన రామచంద్రరావు ట్రోఫీ ఇంటర్ ఆఫీస్ అసోసియేషన్ క్రికెట్ మ్యాచ్ ఫైనల్ రెండవ రోజు పోటీలో ఆట ముగిసేసరికి మద్రాసు జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 125 పరుగులను సాధించగలిగింది. మొన్న జరిగిన ఆటలో మద్రాసు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 182 పరుగులకే ఆలౌట్ అయింది. హైదరాబాదుపై 27 పరుగుల ఆధిక్యంలో మాత్రమే వున్న మద్రాసు జట్టుకు విజయావకాశాలు చాలా స్వల్పంగా కనపడుతున్నాయి.

నిన్న హైదరాబాద్ జట్టు బ్యాటింగ్‌లో, ముంతాజ్ 63, కాజా నజీముద్దీన్ 93, పరుగులను 75 నిమిషాలలో సాధించడం గొప్ప విశేషం. ఒక దశలో హైదరాబాదు జట్టు 80 పరుగులకు ఆరు వికెట్లను నష్టపోయింది. కాని తొమ్మిదవ వికెట్‌లో ముంతాజ్, భాజా, నాగేష్ ప్రతిఘటనల్లో విజయం కొట్టుకోగలిగింది.

సత్తెనపల్లిలో ఆంధ్రప్రదేశ్ బాల్ బాడ్మింటన్ పోటీలు

సత్తెనపల్లి, నవంబర్ 22— పత్రి సంగిం హనుమంతరావు మెమోరియల్ చతుర్థ వార్షిక బాల్ బ్యాడ్మింటన్ అండర్ పోటీలు వచ్చే నెల 19 నుంచి 23వ తేదీవరకు జరిపేందుకు ఇప్పుడు సన్నాహాలు జరుగుతున్నాయి. పోటీలో సింగిల్స్ డబుల్స్ వుంటాయి. పోటీదారులు తమ దరఖాస్తులు వచ్చే నెల పదవ తేదీలోగా తమ పూర్తి చిరునామాలతో విజయరాముడు "శ్రీ పత్రి జగన్నాథరావు, కార్యదర్శి వి.ఎస్.ఆర్. మెమోరియల్ టోర్నమెంట్సు, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా" చిరునామా ద్వారా తెలుసుకొనవచ్చు.

27న కొత్తగూడెం థర్మల్ కేంద్రం ప్రారంభోత్సవం

హైదరాబాద్, నవంబరు 22— కొత్తగూడెం థర్మల్ కేంద్రానికి ఈ నెల 27వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు.

కొల్లాపూరులో 144 సెక్షన్ విధింపు

ఇంతవరకు పోలీసులచే పదిమంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22.— మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో గత శనివారంనాడు పోలీసు కాల్పులకు దారితీసిన ఉద్రిక్త పరిస్థితి దృష్ట్యా కొల్లాపూరులో 144 సెక్షన్ క్రింద నిషేధపు ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.

నిన్న సాయంత్రం ఇక్కడకు అందిన సమాచారం ప్రకారం కొల్లాపూరులో ఇంతవరకు పదిమంది వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది.

కాల్పులలో తీవ్రంగా గాయపడి కర్నూలు ఆసుపత్రిలో చేర్చబడిన 18 మందిలో పిడుగురిని అవుట్ పేషెంటుగానూ, తక్కినవారిని ఆసుపత్రిలోను ఇన్ పేషంటుగానూ చికిత్స చేయడం జరుగుతున్నది.

అయితే గురికి ఈ సందర్భంగా ఆపరేషన్లను చేశారు. గాయపడిన వారిలో ఒక్కరు తప్పక్కిన వారంతా కోలుకుంటున్నట్లు ఈ వార్త తెలుపుతున్నది.

144 సెక్షనుకింద నిషేధపు ఉత్తర్వులు ఈ నెల 27వ తేదీవరకు అమలులో వుంటాయి.

అగ్నిప్రమాదంలో శిశువు దుర్మరణం

శ్రీకాకుళం జిల్లా గ్రామంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 22— శ్రీకాకుళం జిల్లా బ్రాహ్మణతర్ల గ్రామంలో మొన్న సంభవించిన అగ్నిప్రమాదంలో 13 రోజుల శిశువు అగ్నికి ఆహుతయింది.

ఈ ప్రమాదంలో అయిదు ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.

సమారు 18 వేల రూపాయల విలువగల ఆస్తి నష్టమైనట్లు నిన్న ఇక్కడకు అందిన అధికార వార్త ద్వారా తెలుస్తున్నది.

నారాయణరెడ్డిపల్లిలో పోలీసు బందోబస్తు గడువు విస్తరణ

హైదరాబాద్, నవంబర్ 22— అనంతపురం జిల్లా కదిరి తాలూకా నారాయణరెడ్డిపల్లి గ్రామంలో పోలీసు బందోబస్తును డిసెంబరు నుంచి మరి అరవై నెలలపాటు కొనసాగించవలసి వస్తుందని పోలీసు శాఖ పేర్కొంది.

గ్రామంలోని వర్గ విభేదాల దృష్ట్యా శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ చర్యను గైకొన్నది.

విజయవాడలో రంజీట్రోఫీ పోటీలలో పాల్గొన్న కేరళ టీము కెప్టెన్ మదనమోహన్‌కు లయన్స్ క్లబ్ తరపున శ్రీమతి సెల్వరాణి పొన్నయ్య పెండ కప్పును బహూకరించారు

ఆరోగ్యానికి, విద్యకు ఇతోధిక ప్రాధాన్యం

ఆర్థికాభివృద్ధికి అత్యవసరమని ఢిల్లీ సదస్సులో శ్రీ అశోకమెహతా వివరణ

న్యూ ఢిల్లీ, నవంబర్ 22—

ఆరోగ్యం, విద్య, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధికై ఆర్థిక, సాంఘిక వ్యవస్థలను ఏక కాలంలో అభివృద్ధిపరచాలని, ఉత్పత్తిశక్తిని పెంపొందించాలని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ అశోకమెహతా కోరారు.

వైద్య విద్య మహాసభలో ప్రసంగిస్తూ, కేవలంపాక్షికీకరణమగుపాక్షికీకరణలోనిండడంతోసరిపోదని, సమాజంలో, ఆరోగ్యం విద్య పరిస్థితులను అభివృద్ధిపరచాలని శ్రీ మెహతా సూచించాడు. కొత్తగా అభివృద్ధి సాధనలో నిమగ్నమైవున్న దేశాలు సాంఘిక వ్యవస్థకు తక్కువ ప్రాధాన్యాన్ని ఇవ్వరాదన్నారు.

సమాజాభివృద్ధి కార్యక్రమాలకి అయా దేశాలు తమ అవసరాలనుబట్టి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని శ్రీ మెహతా అన్నారు. అర్థికాభివృద్ధి సాధనలో భారత దేశం ఇతర దేశాల అనుభవాన్ని అవసరమైన మేరకు గ్రహించుకోవ్వదని కూడా ఆయన తెలిపారు.

తుపాను సహాయ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి మద్రాసు ప్రభుత్వానికి కేంద్రం ఒక కోటి రూపాయలను మంజూరు చేసింది

విద్యాయువతలానికి శిక్షణ ఇవ్వాలి

ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ అభిప్రాయం

న్యూఢిల్లీ, నవంబరు 22— యువతరం వారికి నవ్యంగా ఆలోచించుటకు, సాంఘిక వంశీమానికి కృషిచేయుటకు విద్యాసంస్థలు కోర్చదాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ కోరారు.

విద్యద్వారానే సాంఘిక వంశీమాన్ని సాధించడానికి వీలవుతుందని, కేవలం ప్లానింగు ద్వారా పురోగమనం సాధ్యపడలేదని డాక్టర్ జాకీర్ హుసేన్ అన్నారు.

కృష్ణాడెల్టాలో రెండవ మాగాణిపంటగా ప్రత్తి

ఐదు లక్షల ఎకరాలలో సాగుకు పరిశీలన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) పొన్నూరు, నవంబర్ 22—

కృష్ణాడెల్టా ప్రాంతం అయిదు లక్షల ఎకరాలలో రెండవ మాగాణిపంటగా ప్రత్తిని పండించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టరు శ్రీ టి.వి. రమణారెడ్డి మొన్న చింతలపూడిలో జరిగిన ప్రత్తి ఉత్పత్తిదారుల మహాసభలో వెల్లడించారు.

ధాన్యం ఉత్పత్తిదారులు వారి వున్న సమస్యానుభవాన్ని సమన్వయంచేసి ప్రత్తి ఉత్పత్తిని పెంపొందించి, దేశీయ ఆర్థికాభివృద్ధికికోర్చదగంతోపాటు ప్రభుత్వం ప్రత్తి దిగుమతులకు సాలీనా వెచ్చిస్తున్న 90 కోట్ల ద్రవ్యాన్ని దేశంలోనే వినియోగమయ్యే విధంగా చేసే బాధ్యత వహించవలెనని శ్రీ టి. వి. రమణారెడ్డి మహాసభను ప్రారంభిస్తూ అభ్యర్థించారు.

మనం వ్యాపార పంటలను అభివృద్ధి పరుచుకొనే అవసరం ఉన్నదని, ధాన్యం పండించే రైతు రెండవ పంటగా ప్రత్తిని పండించవచ్చునని, మనకు తిండి ఎంత అవసరమో వస్త్రం కూడా అంతే అవసరమని గుర్తించవలెనని, ప్రత్తి ఉత్పత్తివల్ల మనకు విదేశ మారకద్రవ్యం అదా అవుతుందని, మనం ఏ 216 ఎఫ్, రకం ప్రత్తిని పండిస్తున్నామని, దీనికితోడు, ఏ బలెండు కాటన్ రకం కూడా మనకు అవసరమేనని, ఇది మాగాణి నేలలో కూడా పండుతుందని, ఈ సంవత్సరానికి పది వేల ఎకరాలు గుంటూరు జిల్లాలోను, 40వేల ఎకరాలకృష్ణా జిల్లాలోను పండించనున్నారని శ్రీ రెడ్డి వివరించారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎం. వెంకటరత్నం మాట్లాడుతూ, దాళవా పంటగా ప్రత్తి ఉత్పత్తిని ఈ సంవత్సరంకంటె వచ్చే పంట సంవత్సరం మూడు లక్షల ఎకరాల వరకు గుంటూరు జిల్లాలో పెంచి, దీని పరపరా చేయడానికి కృషిచేస్తున్నామని చెప్పి, ఎరువుల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయనే వార్తలుకూడ వింటున్నామని, ఇకముందు ఎట్టి అక్రమాలు జరుగకివ్వక, సక్రమపద్ధతిలో పంపిణీ జరిగేట్టు చూస్తామని వాగ్దానమిస్తూ, ప్రత్తి ఉత్పత్తికి సర్వవిధాల సహకరిస్తామని హామీ నిచ్చారు. ప్రత్తి పంటవల్ల మెట్టగడం సమస్యకూడ కొంతవరకు తీరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షతన శ్రీ ఆర్. కె. గాదిరాజు మాట్లాడుతూ, జిల్లాలో అయిదు లక్షల ఇరవై వేల ఎకరాలకు సరిపడ వర్షపాతం కలదని, మరి అరు లక్షల ఎకరాలలో నెలకొల్పు సన్నాహాలు వివరించారు. సభలో శ్రీయుతులు ప్రగడ కోటయ్య, ప్రత్తి విస్తరణాధికారి జయసుల్తాన్ ఉద్దీన్, కావనమండలి సభ్యులు అక్కల కోటయ్య, ప్రత్తి నిపుణులు కె సత్యనారాయణ, మాదవరం సత్యం, అప్పల వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ ప్రత్తి ఉత్పత్తిదారుల సాధకబాధకాలను వివరించి, ఈ పంట అభివృద్ధికి తగుసూచనలు చేశారు.

గత సంవత్సరం ప్రత్తి ఉత్పత్తిలో అధిక ఫలసాయాన్ని సాధించిన రైతులకు బహుమతులను ప్రదానంచేశారు. ఉత్పత్తికి ప్రోత్సాహంనిచ్చిన ఫీల్డ్‌మన్ శ్రీ నిహెచ్. రామనాథంకు స్వర్ణపతకాన్ని బహూకరించారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. పొన్నూరు సమితి అధ్యక్షులు శ్రీ పామర్తి పాటి అంకినీడు ప్రసాద్ తొలుత స్వాగతం పలికారు. చింతలపూడి సర్పంచ్ శ్రీ వి.సి.ఆర్. ఆంజనేయులు చివరలో వందన సమర్పణం చేశారు. ఈ ప్రాంతంలో ప్రత్తి ఉత్పత్తికి ప్రశస్తమైన కృషి సల్పిన పొన్నూరు అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ జె. తుపాసీ నారాయణరావు ప్రత్యేక పర్యవేక్షణంలో కార్యక్రమం విజయవంతంగా సమాప్తమయినది.

పొన్నూరులో వేంకటేశ్వర స్వామి షష్టమ వార్షికోత్సవం

పొన్నూరు, నవంబరు 22— గుంటూరు జిల్లా పొన్నూరు శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ధర్మ సత్రంలో వున్న శ్రీ వేంకటేశ్వర స్వామి షష్టమ వార్షికోత్సవం 23 నుంచి 29వ తేదీ వరకు జరుగుతుంది. విద్యార్థులకు, సాంస్కృతిక కార్యక్రమాలు వుంటాయి.

మద్రాసు ముఖ్యమంత్రి భక్తవత్సలం నవంబరు 21 వ తేదీన మదురై పురపాలక సంఘపు వార్షికోత్సవాన్ని ప్రారంభించారు.

ధరలు

నవంబరు 22 —

బియ్యం (1900)

[illegible]	333.00
[illegible]	370.00
[illegible]	310.00
[illegible]	360.00
[illegible]	340.00
[illegible]	290.00

[illegible] ధరలు

[illegible]	16.32
[illegible]	63.45

దాన్యం ధరలు

[illegible]	29.25
[illegible]	35.25

బులియన్ మార్కెట్

[illegible]	348.30
10 గ్రాములకు	3.55

అపరాలు

[illegible]	80.00
[illegible]	150.00
[illegible]	111.00
[illegible]	180.00
వేరుశనగపప్పు	373.00
వేరుశనగకాయ	126.00
వేరుశనగ నూనె	207.00

గ్రామరాజ్య స్థాపనకు గాంధీజీ తన్నుకలలు

వాస్తవరూపం దాల్చగలవని నాగార్జునసాగర్ సభలో గవర్నర్ ఆశాభావం

హైదరాబాద్, నవంబర్ 22 — రాష్ట్ర గవర్నరు శ్రీ పట్టం థాణుపిళ్లై ఇటీవల పరిసమాప్తంగా మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగార్జునసాగర్, పోచంపాడ్, ఖిమ్మం జిల్లాలలో పర్యటించారు.

నాగార్జునసాగర్‌లో శ్రీ ప్రకాశరావుజీ అధ్యక్షతన జరిగిన ఒక ఉత్సవంలో ప్రజలందరి సమక్షానికి గవర్నర్ ప్రారంభోత్సవం చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి, నాగర్‌కర్నూలు తాలూకాలలో కూడా, గ్రామదాన, ప్రజలదాన మున్నగు ఉద్యోగులకు ఇప్పుడిప్పుడే మంచి ప్రోత్సాహం లభిస్తున్నందుకు గవర్నరు హర్షాన్ని వెలుబుచ్చారు.

గ్రామదాన నెలకొల్పిన గాంధీజీ కలలు ఈ ఉద్యమం వల్ల వాస్తవ రూపం దాల్చగలవని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

టివియస్ వారు అమ్మే ఆటో ఎస్సెస్సరీలు నమ్మకమైనవి



టివియస్ వారు అమ్మే విడిభాగాలు దీర్ఘకాలపు పరీక్షకు తట్టుకున్నాయని, బస్ లారీ వ్యాపారస్థులకు కారు స్వంతదారులకు తెలుసు.
మీ నిర్వహణ ఖర్చులు తగ్గించుకోండి బాగా పరీక్ష చేయబడి టివియస్ వారు అమ్మే విశిష్టమైన విడిభాగాలను ఉపయోగించండి.

టి. వి. సుందరమ్ అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై – తిరుచి – తిరునల్వేలి – పుదుక్కోట్టై – శేలమ్
కోయంబత్తూరు – టివేంద్రమ్.

సుందరం మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు – బెంగళూరు – శికింద్రాబాదు (A.P.)

మద్రాస్ ఆటో సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు – బెంగళూరు.

టివియస్ వారు అమ్మే నమ్మకమైన విడిభాగాలు:

LUCAS TVS — Automobile electrical equipment
W/L — Commercial Wheels
Canara — Canara Springs and Leaves
FERODO — Brake Linings and Clutch Facings
MICO — Fuel Injection Parts
BORG & BECK — Clutch Spares
TRANCO VALVES
SIRUBBER — Engine Mountings and Bushing Kits
TVS — Hydraulic Brake System
KAP AUTO PARTS
DOUBLE PRECISION PARTS
ROLON — Timing Chains
FRITZ — Filter Elements
QHR — Tie Rod Ends
BANCO — Gaskets and Radiators
Sunfit — Machined Auto Parts
CD TVS — Compressor and Servos
Fenner — Fan Belts
ABC — Roller Bearings
Finflex — Auto Cables
HELLA — Horns
NBC — Ball Bearings
TEX — Wiper arms and Blades
SUN-KAST — Clutch Housings and Brake Drums
TVS

AWT-MAS-3722